సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | సోమవారం 15 డిసెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 348
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Vijayawada.

## బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

### బీజేపీ పార్లమెంటరీ బోర్డు కీలక నిర్ణయం



భారతీయ జనతా పార్టీ ఆదివారం నాడు అగ్రస్థాయిలో ముఖ్యమైన సంస్థాగత మార్పులు చేసింది. బిహార్ మంత్రి, ఎమ్మెల్యే నితిన్ నబిన్‌ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఓ ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపింది. దాంతో నబిన్ ప్రస్తుత పార్టీ చీఫ్ నడ్డా స్థానంలోకి రానున్నారు. ఈ ప్రకటన బీజేపీలో విస్తృతమైన సంస్థాగత మార్పులను

మిగతా 3 లో..



## కాంగ్రెస్ ర్యాలీ పూర్తిగా విఫలమైంది

### బీజేపీని ఎదుర్కోలేక ఓట్ చోరీ వాదన
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వామర్శలు

రామ్ లీలా మైదానంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ ర్యాలీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పార్లమెంట్‌లో బీజేపీని ఎదుర్కోలేక కాంగ్రెస్ ఓట్ చోరీ అనే అంశాన్ని తెరపైకి తెస్తుందని

మిగతా 2 లో..



## తెలంగాణలో చలిపులి పంజా..

### గజగజ వణుకుతున్న ప్రజలు..!

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలో భారీగా శీతల గాలుల ప్రభావం కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ

మిగతా 2 లో..



## సాయుధ దుండగులు బీభత్సం

### సిడ్నీ బీచ్‌లో ఆకస్మిక ఉగ్రదాడి
### కాల్పుల్లో 11 మంది మృతి

ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఇద్దరు సాయుధ దుండగులు బీభత్సం సృష్టించారు. బాండీ బీచ్‌లో పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు

మిగతా 2 లో..

# హస్తందే హవా..

- రెండో విడతలోనూ మద్దతుదారుల గెలుపు
- 2 వేలకు పైగా స్థానాల్లో విజయకేతనం
- పలుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ హోరాహోరీ
- ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు
- మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదు




తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2198కు పైగా సర్పంచి స్థానాల్లో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు 1163, బీజేపీ మద్దతుదారులు 254 స్థానాల్లో గెలుపొందారు. 615 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదైంది. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 3,911 సర్పంచ్, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామ పంచాయతీల్లో ఓట్ల లెక్కింపును చెపట్టారు. దీంతో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. రెండో విడతలో 4,332 సర్పంచ్ స్థానాలకుగానూ 415, వార్డుల్లో 38,322కి గాను 8,304 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారుల మధ్య స్వల్ప వాగ్వాదం తలెత్తింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. హనుమకొండ జిల్లా ఐనవోలులో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్వగ్రామం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మహేందర్ విజయం సాధించారు. పరకాల ఎంపీడీవోపై హనుమకొండ కలెక్టర్ స్నేహశబరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కోసం ఉపయోగించే పెట్టెలకు గుర్తింపు స్టిక్కర్లు అంటించడంలో ఆలస్యం చేయడంపై ఆమెను నిలదీశారు. పరకాల మండలం నాగారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని చల్లబర్చారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తన స్వగ్రామం ఝరాసంఘంలో తోటి గ్రామస్థులతో కలిసి లైన్‌లో నిలబడి ఓటు వేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి ఓటు హక్కును

మిగతా 2 లో..



## త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుంది

### వాళ్ళను తప్పిస్తారనే వార్తల్లో వాస్తవం లేదు
### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



మంత్రులు పొన్నం ప్రభాకర్, సురేఖలను తొలగిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉందని తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, సురేఖలను తొలగిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఆ ఇద్దరూ బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులని, పార్టీ కోసం కష్టపడినవాళ్లు అని కితాబిచ్చారు.

మిగతా 3 లో..

# అంబేడ్కర్ రాజ్యాంగాన్ని కాపాడుతాం

- దళితుల గొంతును అణచివేస్తున్న మోదీ సర్కార్
- క్రమంగా రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోంది
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- మోదీ, అమిత్ షా కలిసే ఓట్ చోరీ
- బీజేపీ ప్రభుత్వంతో ఈసీ కలిసి పనిచేస్తోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణ
- బ్యాలెట్ పేపర్ ఎలక్షన్స్‌లో పోటీ చేయండి
- దేశ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోన్న మోదీ
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ
- ఓట్ చోర్-గద్దీ ఛోడ్ పేరు కాంగ్రెస్ మహా ధర్నా
- ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహణ

సామాజిక న్యాయానికి పునాదిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దళితుల విద్య, ఉపాధి రంగాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన పురోగతిని వెనక్కి నెట్టి వేస్తోందని విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన తొలి షెడ్యూల్డ్ కులాల సలహా కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ మేరకు మాట్లాడారు. 'బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను బలహీనపరుస్తోంది. సమానత్వాన్ని ప్రోత్సహించకుండా వివక్షను సమర్థిస్తోంది. బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మేం ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపడేలా చేయనివ్వం. స్వాతంత్ర్యానికి ముందే కాంగ్రెస్ పార్టీ సమాజంలో వ్యాపించిన వివక్షను నిర్మూలించాలనే సంకల్పం తీసుకుంది. ఆ బాధ్యతను దేశం స్వీకరించాలని గుర్తించిందని ఆ దృక్పథంతోనే కీలక చట్టాలు రూపొందించాం. అంటరానితనాన్ని నేరంగా పరగణించే 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం. అలాగే 1989 ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం. దళితులపై జరిగే అత్యాచారాలు కేవలం నేరాలు మాత్రమే కాక, సామాజిక న్యాయంపై దాడులని స్పష్టం చేసింది. ఈ చట్టాన్ని రాజీవ్ గాంధీ నేతృత్వంలోని

మిగతా 3 లో..

## దేశం కోసం రాహుల్ గాంధీని గెలిపించాలి

- లేకపోతే పేదలు ఓటు హక్కును కోల్పోతారు
- మోదీకి వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడాలి
- 'ఓటు చోర్ గద్దీ చోడ్' ర్యాలీలో రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి సంబంధించి ఒక ప్రకటన చేసి వివాదం రేకెత్తించారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆదివారం నాడు నిర్వహించిన 'ఓటు చోర్ గద్దీ చోడ్' ర్యాలీలో

మిగతా 3 లో..



## మళ్లీ రాజకీయంగా యాక్టివ్ కానున్న కేసీఆర్

### నదీ జలాలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం!
### 19 బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్షం భేటీ
### పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో కేసీఆర్ సమావేశం



తెలంగాణ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు సంచలన నిర్ణయం తీసుకున్నారు. మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్షం, పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో సమావేశం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక అంశాలపై కేసీఆర్ పార్టీ నాయకత్వంతో చర్చించనున్నారు. ఆరు గ్యారంటీల్లో విఫలమవడం, రేవంత్ రెడ్డి ఘోర వైఫల్యంపై పార్టీ నాయకత్వానికి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కారణాలను విశ్లేషించడం లేదు

ఎన్నికల్లో ఓటమిని బీఆర్ఎస్ అంగీకరించలేకపోతోందని ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలతో అర్థం అవుతోంది. నెలరోజులు తిరక్కుండానే కాంగ్రెస్‌ను 420 అంటూ బుక్‌లెట్ విడుదల చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా చూడాలి. దాదాపు పదేళ్లపాటు అహంకారంతో కూడిన అధికారం చెలాయించి..తెలంగాణను అప్పులకుప్పగా తయారు చేసిన కెసిఆర్, ఆయన కుటుంబం ఇప్పుడు, అప్రజా స్వామికంగా మాట్లాడుతోంది. అధికారం పోవడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రేలాపనలు చేస్తోంది. దళిత సిఎం వంటి హామీ మొదలు అనేక హామీలను అమలు చేయకుండా, తెలంగాణ అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణను దోచుకున్నది చాలక ఇప్పుడు ..కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే బురదజల్లే మైండ్‌గేమ్ ఆడుతోంది. ఎక్కడ తమ అవినీతిని తవ్వి తీస్తారోనన్న భయం బిఆర్ఎస్ నేతలను వెన్నాడుతోంది. అందుకే నిద్ర పోవడం లేదు. వెంటనే హామీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదేమో. పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఓట్లు పడాలంటే ఇలాంటి ఎత్తుగడలు వేయాలని అనుకుంటున్నారేమో...ఇంకా అధికార మత్తు వీడకపోవడం వల్ల..తమకు అధికారం లేదన్న నిజాన్ని గుర్తించకుండా చేస్తున్న విపరీత వ్యాఖ్యలు తప్ప మరోటి కాదు. వారి మాటలు వింటున్న వారికి వెగటు పుట్టించడమే గాకుండా..ప్రజల్లో ఛీత్కరించుకునే పరిస్థితి రాబోతోంది. ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేశారని, తమను ఓడించి తప్పు చేశామని బాధపడుతున్నారని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖలు ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ముఖ్యంగా కెటిఆర్ తదితరులు ఇలా అనుకుంటున్న తీరును రిదిద్దుకుంటే మంచిది. నిజానికి ప్రజలు సరిగ్గానే ఓటేశారు. కెసిఆర్ అహంకార పూరిత అధికారాన్ని తట్టుకోలేకనే దించేశారు. దీనికి లెక్కలు కట్టాల్సిన పనిలేదు. తమకు , కాంగ్రెస్ పార్టీకి కేవలం రెండు శాతం ఓట్ల తేడానేనని లెక్కలేయడం మానేస్తే మంచిది. గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ముమ్మాటికీ బిఆర్ఎస్ అని చెప్పక తప్పదు. 32 మెడికల్ కాలేజీలకు బదులు 32 యూట్యూబ్ చానళ్లు పెట్టుకోవాల్సిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఫ్రస్టేషన్‌ను నిరూపిస్తోంది. అధికారమనే పొర కమ్మడంతో ప్రజలు కనిపించక పాలన చేశారు. ప్రజాభవన్ వద్దకు వెళితే ప్రజలు ఎలాంటి సమస్యలతో వస్తున్నారో కనిపిస్తుంది. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ పేర్లతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి, బలవంతంగా రైతుల భూములు గుంజుకుని, తమ ఫామ్‌హౌజ్ భూములకు మాత్రం కంచెలు వేసుకుని నిరంకుశంగా పోలీసులతో లాఠీ దెబ్బలు తినిపించి, ప్రజలను, రైతులను జైళ్లకు పంపి, ఊచలు లెక్కబెట్టించిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు. ఇవన్నీ కాదనలేని సత్యాలు. నిరంకుశ పాలనను తారాస్థాయికి తీసుకుని వెళ్లిన విషయం మరచిపోయి...ఇప్పుడు నంగనాచి మాటలు మాట్లాడితే ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. మొత్తంగా కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ హైకమాండ్ తీరు తప్పుల్ని దిద్దుకునేలా కనిపించడం లేదు. ఎందుకు ప్రజలు తమను దూరం పెట్టారో కారణాలను విశ్లేషించడం లేదు. లోతుగా విశ్లేషిస్తే గ్రేటర్‌లో తప్ప.. మిగిలిన ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఏకంగా పది శాతానికిపైగా ఓట్ల తేడాతో వెనుకబడిందని ఫలితాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్దిచెప్పుకుంటే సరిపోదు. తప్పులు సరిదిద్దుకుందామన్నా ఇప్పుడు అవకాశం లేదు. కాళేశ్వరం పాపం బద్దలు కాబోతున్నది. సింగరేణి పాపం కూడా బద్దలు కాబోతున్నది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపకం, దళితబంధు..ఇలా అన్ని స్కీమ్‌ల వెనక పెద్దపెద్ద స్కాములు ఉన్నాయని అంటున్నారు. ఇవన్నీ గమనించే కేటీఆర్ పదేపదే ఈ రెండుశాతం తేడా ఓట్ల సిద్ధాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరించడం వల్లనే ప్రజలు తమకు బుద్ది చెప్పారని అంగీకరించే సంస్కారం బిఆర్ఎస్ నేతలకు లేకుండా పోయింది. వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్నది అర్థం అయ్యింది. అందుకే నెలరోజులు కూడా కానీ కొత్త ప్రభుత్వాన్ని ఎలా బద్‌నామ్ చేయాలా అని ఆలోచన చేస్తున్నారు. ఓ వైపు బిజెపి, మరోవైపు బిఆర్ఎస్ ఇదే పనిలో ఉన్నాయి. తెలంగాణలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు విడుస్తున్నారు. కేటీఆర్ తీరు చూస్తుంటే అధికారం లేకపోవడంతో ఉండలేకపోతున్నారని అర్థం అవుతోంది. ప్రజల తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని ప్రజలు కూడా నిట్టూరుస్తున్నారు. చేసిన తప్పులను ఒప్పుకుని, మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తేనే బిఆర్ఎస్‌కు మనుగడ ఉంటుంది. ఇలాగే పిచ్చిపిచ్చిగా వాగితే మాత్రం ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయం. ప్రజల నాడిని పసిగట్టి ఆత్మపరిశీలన చేసుకుని పాలనను ప్రజలకు చేరువ చేయడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యింది. ప్రజలంటే లెక్కలేకుండా వ్యవహరించింది చాలక... సిఎం అన్నవాడు ప్రజలను కలవాల్సిన అవసరం ఏముందని వాదించిన మూర్ఖులు...ప్రజల ఓట్లు ఎందుకు కావాలో చెప్పలేదు. ప్రజలు కూడా తమకు అవసరం లేని, తమను కలవని సిఎం వద్దను కున్నారేమో.. అందుకే ఓడించారేమో.. వీరు ఇలాగే మాట్లాడితే..ఇలాగే లెక్కలు వేస్తే..వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత భంగపాటు తప్పదని గుర్తించాలి. అందుకే మంత్రి సీతక్క ఓ మాట అన్నారు...తమది గడీల పాలన కాదని..గరీబు బిడ్డల పాలన అని..!

## తెలంగాణలో చలిపులి పంజా..

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలోని 6 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ ప్రకటించింది.ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజలు చలి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. చలి గాలుల కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. అత్యవసరం అయితే తప్ప ఉదయం, రాత్రి వేళల్లో ప్రయాణాలు చేయరాదని అధికారులు కోరారు. శీతల గాలుల నేపథ్యంలో ప్రజలు వెచ్చని దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్ జిల్లాలో నమోదైంది. ఇక్కడ రికార్డు స్థాయిలో 6.2 డిగ్రీల సెంటిగ్రేడ్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే హన్మకొండలో 12, రాజేంద్రనగర్ లో 10, పటాన్చెరులో 9, మెదక్ లో 8.8 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర దిశ నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు గజగజ వణుకుతున్నారు.



# హస్తందే హవా..

మొదటిపేజీ తరువాయి..

వినియోగించుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తన స్వగ్రామం కొరివిపల్లి ఓటు వేశారు. చేగుంట మండలం రుక్మాపూర్‌లో ప్రశాంత్‌రెడ్డి అనే వ్యక్తి సింగపూర్ నుంచి వచ్చి ఓటేశారు. సిద్దిపేట జిల్లా పోతారంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొప్పాపూర్‌లో మెదక్ ఎంపీ విజయం సాధించింది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంతూరు దమగ్నాపూర్‌లో కృష్ణయ్య శెట్టి(బీఆర్ఎస్) గెలిచారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ విజయం సాధించారు. చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీచేసిన మహేందర్ గెలిచారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం అప్పటికే ఆమె మృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. 8వ వార్డుకు తిరిగి నోటిఫికేషన్ నిర్వహించి ఎన్నిక నిర్వహిస్తామని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్య తెలిపారు. చేవెళ్ల మండలం గుండాలలో ఒక్క ఓటుతో సర్పంచ్‌గా బుచ్చిరెడ్డి(కాంగ్రెస్) గెలిచారు. బీఆర్ఎస్ మద్దతుదారు కాంత్‌రెడ్డిపై ఒక్క ఓటుతో విజయం సాధించారు.ఖమ్మం జిల్లా కామేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా టీడీపీ



మాధవనేని రఘునందన్‌రావు దంపతులు ఓటు వేశారు. భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రెండో విడత పల్లెపోరు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తమ గ్రామ పరిపాలకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటేశారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యాందాస్ నగర్‌లో అత్తపై కోడలు విజయం సాధించారు. అత్త నరసమ్మపై కోడలు రమ 18 ఓట్ల మెజార్టీతో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుదారు విమల 12 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కరీంనగర్ జిల్లా అంబాల్‌పూర్‌లో ఒక్క ఓటుతో సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్ (కాంగ్రెస్) గెలుపొందారు. వేగుర్ల ఎల్లయ్యపై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు.దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంతూర్లో బీఆర్ఎస్ మద్దతుదారు పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ మద్దతుదారులు ఆందోళనకు దిగారు. 9 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడంపై కాంగ్రెస్ మద్దతుదారులు నిరసన తెలిపారు.నల్గొండ జిల్లా వేములపల్లి మండలం మంగాపురం సర్పంచ్‌గా పోటీ చేసిన ఉపేంద్రమ్మ డ్రాలో తన అదృష్టాన్ని పరీక్షించుకోగా గెలిచారు. దామరచర్ల మండలం గణేష్‌పాడులో ఒక్క ఓటుతో కాంగ్రెస్ మద్దతుదారుపై రమేశ్‌నాయక్ (బీఆర్ఎస్) గెలిచారు. నల్గొండ జిల్లాలో ఇసుకబావిగూడెం సర్పంచ్‌గా ఒక్క ఓటుతో కాంగ్రెస్ మద్దతుదారు కల్లూరి అనిత గెలిచారు.రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మాసానిగూడ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. 8వ వార్డు సభ్యురాలిగా పోటీ చేసిన పల్లె లత (42) ఈనెల 7వ తేదీన అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆదివారం జరిగిన పోలింగ్‌లో ప్రత్యర్థి పల్లె అనితపై లత 30 ఓట్ల ఆధిక్యంతో గెలుపు సాధించారు. 7వ తేదీ సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. మద్దతుదారు అజ్మీరాహరి గెలుపొందారు. కామేపల్లి కామేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అజ్మీరా హరిని తెలుగుదేశం పార్టీ బలపరిచింది. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం గూడూరు ఎన్నిక ఫలితాన్ని అధికారులు నిలిపివేశారు. రీకౌంటింగ్ చేసినా ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో ఫలితం ఆగిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో వెంకయ్యపల్లి సర్పంచ్ ఫలితం టాస్ ద్వారా తేలింది. టాస్ ద్వారా కాంగ్రెస్ మద్దతుదారు వెంకటలక్ష్మిని అదృష్టం వరించింది. ఇందు(బీఆర్ఎస్), వెంకటలక్ష్మికి సమాన ఓట్లు రావడంతో ఆర్వో టాస్ వేసి ఫలితాన్ని తేల్చారు. మెదక్ జిల్లా నార్సింగిలో సర్పంచ్ అభ్యర్థి భర్త సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశారు. నర్సంపల్లి పెద్దతండా పంచాయతీ సర్పంచ్ పదవికి శంకర్ నాయక్ భార్య పోటీ చేస్తున్నారు. అయితే ప్రత్యర్థులు ఓటుకు రూ.2 వేలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఆరోపించారు. గతంలో తాను సర్పంచ్ పదవికి పోటి చేసి ఓడిపోయానని, డబ్బులు పంచి ప్రత్యర్థులు ఎన్నికల్లో నెగ్గుతున్నారంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలపడంతో కాసేపు గందరగోళం నెలకొంది.రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థులు చంద్రకళ, సౌమ్య వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగి, ఘర్షణకు దారితీసింది. పరస్పరం దాడి చేసుకోవడంతో సర్పంచ్ అభ్యర్థులు ఇద్దరికి గాయాలుకాగా, వారిని జడ్చర్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సమాచారం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు సైతం స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సర్దిచెప్పకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని తెలుస్తోంది.రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థులు చంద్రకళ, సౌమ్య వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగి, ఘర్షణకు దారితీసింది. పరస్పరం దాడి చేసుకోవడంతో సర్పంచ్ అభ్యర్థులు ఇద్దరికి గాయాలుకాగా, వారిని జడ్చర్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సమాచారం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు సైతం స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సర్దిచెప్పకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని తెలుస్తోంది.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కోనాయిపల్లెలో పంచాయతీ ఎన్నికల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేస్తున్నారంటూ బీజేపీ, కాంగ్రెస్ వర్గాలు వాగ్వాదానికి దిగగా.. ఇది ఘర్షణకు దారితీసింది. పోలీసులు వారిని చెదరగొట్టడంతో గొడవ సద్దుమణిగింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇతర గ్రామాల వారు వచ్చి ప్రచారం నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం తెలపడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణతో ఉద్రిక్తత నెలకొంది.



# మళ్లీ రాజకీయంగా యాక్టివ్ కానున్న కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

చేయనున్నారు. కృష్ణా గోదావరి జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై సమావేశంలో కీలక చర్చ జరుగనుంది.పొరుగున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోదావరి కృష్ణ జలాలను కొల్లగొడుతున్నా కూడా అడ్డుకునే విషయంలో రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమవడం.. తెలంగాణ ప్రజలు, రైతుల సాగునీటి హక్కులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని కేసీఆర్ భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చ జరగనున్నదని పార్టీ వర్గాలు తెలిపాయి.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రం ముందు ప్రతిపాదించడం బాధాకరంగా కేసీఆర్ భావిస్తున్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరిల్లి రావడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని కేసీఆర్ అసహనంతో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమే అని ఇప్పటికే ప్రకటించారు.పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో రాష్ట్రం నుంచి ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు ఒక్కరూ మాట్లాడిన పాపాన పోవట్లేదు. తెలంగాణ ప్రయోజనాలకు, రైతుల ప్రయోజనాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే గండి కొడుతున్నదనేది స్పష్టమవుతున్నది. తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కేంద్ర బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని, కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జల దోపిడీకి సహకరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాన్ని ఎదుర్కోవాలంటే తెలంగాణ సమాజం మరొకసారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యమని గులాబీ బాస్ కేసీఆర్ భావిస్తున్నారు.హ్యాట్రిక్‌గా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఉంటే పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి ఇప్పటికే నీళ్లు అందేవని.. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడేవని కేసీఆర్ పేర్కొంటున్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రజల ప్రయోజనాలపై రేవంత్ రెడ్డి పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించడంతో పూచిక పొల్లంత పని కూడా చేయలేదనే అభిప్రాయంలో కేసీఆర్ ఉన్నారు. దీని ఫలితంగా మూడు జిల్లాల ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెండేళ్లు గడిచినా కూడా తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించదని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాలలో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరాతి ఘోరం, దుర్మార్గంగా కేసీఆర్ మండిపడుతున్నారు. సాగునీరు, తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదని ఈ సమావేశం ద్వారా కేసీఆర్ చెప్పబోతున్నారు. దీనికి అనుగుణంగా చేపట్టబోయే ప్రజా ఉద్యమాల నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచరణపై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్ నగరం నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం అవుతోంది. ఈసారి మరింత వినూత్నంగా కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు నగరవాసులు ఎదురుచూస్తున్నారు. అయితే నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పలు కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు స్టార్ హోటళ్లు, క్లబ్‌లు, బార్‌లకు కొన్ని నిబంధనలు విధించారు.నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు సంబంధించి హోటళ్లు, క్లబ్‌లు, బార్‌లకు నగర సీపీ సజ్జనార్ కీలక మార్గదర్శకాలు చేశారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి, జనవరి 1 హ్యాపీ న్యూ ఇయర్ వేడుకల నిర్వహణకు నక్షత్రాల హోటళ్లు(స్టార్ హోటళ్లు), క్లబ్స్, బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్‌ల నిర్వాహకులు 15 రోజుల ముందుగానే తమకు దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. నూతన సంవత్సర వేడుకలకు హాజరయ్యే వారికి ఇబ్బంది కలగకుండా, శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా రూల్స్ ప్రకారం ఏర్పాట్లు ఉండాలని స్పష్టంచేశారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలుచోట్ల సెలబ్రేషన్ పార్టీలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ క్రమంలో కొంతమంది ఆకతాయిలు ఫుల్‌గా మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి బైకులతో స్వైర విహారం చేస్తుంటారు.

## కాంగ్రెస్ ర్యాలీ పూర్తిగా విఫలమైంది

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. రాహుల్ గాంధీ తన వైఫల్యాన్ని దాచడానికి, ఓట్ చోరీ అనే సాకును వాడుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. దాదాపు పలు ఎన్నికల వైఫల్యాల తర్వాత కూడా రాహుల్ గాంధీ తనను తాను నాయకుడిగా ఎలా సమర్థించుకోగలుగుతారని ప్రశ్నించారు.ఓట్ చోరీ లాంటి అంశాలు కేవలం తన నాయకత్వాన్ని ఆ పార్టీ క్యాడర్ ప్రశ్నించకుండా ఉండేందుకు మాత్రమే అని ఆరోపించారు. మొత్తంగా రామ్ లీలా మైదానంలో కాంగ్రెస్ చేసిన ర్యాలీని



ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీపై కూడా కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎన్నికల కమిషన్‌లోని సభ్యులపై దాడి చేస్తూనే, రాజ్యాంగ కార్యకర్తలను బెదిరించి, వారి విధులను నిర్వర్తించకుండా నిరోధించడం ద్వారా ఆమె హిట్ లిస్ట్‌ను సిద్ధం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా ఆరోపించారు.

## సాయుధ దుండగులు బీభత్సం

మొదటిపేజీ తరువాయి..

అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ఈ క్రమంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది మృతిచెందారు. 29 మంది గాయపడ్డారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6.30 గంటల సమయంలో కాల్పులు కలకలం రేపాయి. కాల్పులు మొదలైన వెంటనే అక్కడున్నవారు నేలపై పడిపోవడం, దాక్కోవడం, కొందరు సముద్రం వైపు పరుగులు తీయడం వంటి దృశ్యాలు చోటుచేసుకున్నాయి. గాయపడినవారిలో పర్యాటకులతో పాటు స్థానికులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో చిన్నారి సహా ఓ పోలీసు అధికారి ఉన్నట్లు ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. గాయపడిన 29 మందిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఇద్దరు పోలీసు అధికారులు ఉన్నారని వారి పరిస్థితి విషమంగా ఉందని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. నల్లటి దుస్తులు ధరించిన ఇద్దరు దుండగులు సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.కాల్పులు జరుపుతున్న దుండగుడిని ఓ పర్యాటకుడు అడ్డగించి అతడి చేతులో ఉన్న తుపాకీ లాక్కొని కాల్చేందుకు ప్రయత్నించాడు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కాల్పుల సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు కాల్పులు జరపగా ఒక దుండగుడు హతమయ్యాడు. మరొకడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతిచెందిన దుండగుడికి చెందిన కారులో %Xజుణ%ను గుర్తించిన పోలీసులు వెంటనే బాంబ్ డిస్పోజల్ యూనిట్‌కు సమాచారమిచ్చారు. ఇది ఉగ్రదాడి అని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. మృతిచెందిన దుండగడి కారులో %Xజుణ%ను గుర్తించామని చెప్పారు. కౌంటర్ టెర్రరిజంకు చెందిన బృందం దర్యాప్తు చేపడుతుందని వెల్లడించారు. సిడ్నీలోని యూదులను లక్ష్యంగా చేసుకొని దుండగులు కాల్పులకు పాల్పడినట్లు అనుమానిస్తున్నామని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. కాల్పులు జరిగిన సమయంలో బాండీ బీచ్‌లో దాదాపు వెయ్యి మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు.బాండీ బీచ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ



అల్బనీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన, హింస, ద్వేషానికి ఆస్ట్రేలియాలో చోటులేదని అన్నారు. పోలీసులు, అత్యవసర ప్రతిస్పందన దళాలు సహాయక చర్యలు చేపడతున్నాయని చెప్పారు. ప్రజలు పోలీసుల సూచనలను పాటించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన బాండి బీచ్‌లో ఈ తరహా ఘటన జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. పర్యాటకులు భయాందోళనకు గురవుతుండగా, ఆస్ట్రేలియా ప్రభుత్వం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది.మరోవైపు ఆస్ట్రేలియాలోని బీచ్‌లో దుండగులు కాల్పులకు దిగి 11 మందిని పొట్టనపెట్టుకున్న ఘటనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని సంతాపం ప్రకటించారు. యూదుల పండగరోజు కాల్పులు జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని, ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా భారత్ ఖండిస్తుందని అన్నారు.

## బీసీ సంఘాలలోని నాయకులు

# రాజకీయ అభిచారులా..? లేక వ్యభిచారులా..?

### ఆంధ్ర రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించే దమ్ము నేటి పాలకులకు ఉందా..?

### ఎన్డీఏ కూటమికి జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ " వారణాసి మురళీకృష్ణ " సవాల్




**బ్యూరో ఇంఛార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : సాక్ష్యం** ఆంధ్రప్రదేశ్లో బీసీలు స్వాతంత్రం పొందిన ఆరంభం నుండి నేటి వరకు కేవలం బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు తప్ప.. బీసీలకు రాజ్యాధికారం నాటినుండి నేటి వరకు అందని ద్రాక్ష పండు వలె ఊరిస్తూనే వస్తుంది.ఇందుకు గల ప్రధాన కారణం బీసీ సంఘాల నాయకులు కొందరు వారి స్వార్థపూరిత రాజకీయాల మనుగడ కోసం తల్లి పాలు తాగి తల్లి గుండెల మీద గుద్దుతున్న వైనంగా నాటినుండి నేటి వరకు పరిస్థితులు ఆవగింజంతైన మార్పు లేకుండా బీసీ సంఘాలు తమ స్పర్శ జ్ఞానాన్ని పూర్తిగా కోల్పోవడంతో నేటికీ ఆంధ్రప్రదేశ్లో మొత్తం జనాభా లో 56% పైగా బీసీలే ఉ న్నప్పటికీ బీసీ ముఖ్యమంత్రిగా కనీస ప్రకటనకు కూడా ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరియు ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రకటించేందుకు కూడా ఇష్టపడడం లేదంటే..నేటి పాలకులు బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారంటంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు..? అంటూ బుధవారం నాడు విజయవాడలో పివిసి మాల్ సమీపంలో గల జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ " వారణాసి మురళీకృష్ణ " బీసీ సంఘాల నాయకుల పై ధ్వజమెత్తారు.పూర్తి వివరాల్లోకెళ్తే నాడు భారతదేశంలో వెనుకబడిన తరగతుల కోసం అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ పథకాలు ఏమిటి? సామాజిక మరియు విద్యాపరమైన అసమానతలను పరిష్కరించడంలో వాటి పాత్రను అంచనా వేయండి. భారతదేశంలో సమానాధికార చర్యలు చారిత్రక అన్యాయాలను సరిదిద్దే రాజ్యాంగ సాధనంగా పనిచేస్తాయి.రాజ్యాంగంలోని 15(4),16(4),మరియు 340 అధికరణల ద్వారా రాష్ట్రాలు,వెనుకబడిన తరగతుల (%వాదీజ% ల) కోసం లక్ష్యబద్ధమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.ఈ చొరవ జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక మరియు అభివృద్ధి సంస్థ (%చీదీజఖీణజ%) వంటి సంస్థలు మరియు 10 వ సుస్థిరాభివృద్ధి లక్ష్యం అసమానతల తగ్గింపు(%ూణ+% 10)తో సమన్వయం చేస్తూ,సమగ్ర వృద్ధిని ప్రోత్సహిస్తున్నాయి. (ఎ) భారతదేశంలో వెనుకబడిన తరగతుల కోసం రూపొందించిన కీలక సంక్షేమ పథకాలు పేర్లతో సహా పూర్తి వివరాలు : విద్యా పురోగతి పథకాలు : 1.హాజాతీయహా%వాదీజ%హాఫెలోషిప్ : -ఇది %వీూష్ట్రఅశ్రీ%. మరియు %ూష్ట్ర.ణ%.విద్యను అభ్యసించే %వాదీజ% విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తుంది.పరిశోధన మరియు విద్యా రంగాలలో వారి ప్రాతినిధ్యాన్ని పెంచుతుంది. 2.%ూజ/వాదీజ%ల కోసం ఉచిత కోచింగ్ : -%ఖూాజ,చీజుజు%,బ్యాంకింగ్ పరీక్షలకు శిక్షణ, స్టైపెండ్,మరియు పుస్తకాలను అందిస్తుంది. ఇది " విద్యా సమర్థత "ను ప్రోత్సహిస్తుంది. 3.కేంద్ర ప్రాయోజిత వసతిగృహ పథకం : -ఇది గ్రామీణ వెనకబడిన తరగతుల (%వాదీజ%) విద్యార్థులకు మాధ్యమిక మరియు ఉన్నత విద్యకు సురక్షిత వసతితో ప్రవేశం కల్పిస్తుంది. 4.తెలంగాణహా%దీజ%హారెసిడెన్షియల్ స్కూళ్లు : -2023 నాటికి 261 పాఠశాలలు సుమారు 1.3 లక్షల విద్యార్థులకు సేవలందిస్తున్నాయి.10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరుస్తూ, డ్రాపౌట్ రేటును తగ్గిస్తున్నాయి. 5.ప్రీ -హామరియు పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్లు : -తక్కువ ఆదాయం గల వెనుకబడిన తరగతుల (%వాదీజ%) విద్యార్థులకు ట్యూషన్, పుస్తకాలు,మరియు పరీక్ష రుసుములను ఈ పథకం ద్వారా అందిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలలో విద్యా అంతరాలను తగ్గించడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. (బి)ఆర్థిక సాధికారత మరియు నైపుణ్యాభివృద్ధి : 1.హాప్రధానమంత్రి విశ్వకర్మ యోజనహా(2023): -18 సాంప్రదాయ వెనకబడిన తరగతుల (%వాదీజ%) చేతివృత్తి సమూహాలకు 15,000 టూల్కిట్ ప్రోత్సాహం, 1 లక్ష వరకు సబ్సిడీ రుణాలు,మరియు డిజిటల్ ఆన్బోర్డింగ్ వంటి అంశాలను లక్ష్యంగా చేసుకొని ఈ పథకాన్ని రూపొందించారు. 2.నూతన స్వర్ణిమ యోజన: -3 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం గల %వాదీజ% మహిళలకు 2 లక్షల వరకు వడ్డీ రహిత రుణాలు ఈ పథకం ద్వారా అందిస్తున్నారు. 3.మహిళా సమృద్ధి యోజన: -%దీజ% మహిళలకు 1.4 లక్షల వరకు సూక్ష్మ ఆర్థిక సహాయం మరియు వడ్డీ రాయితీలు ఈ పథకం ద్వారా కల్పిస్తున్నారు. 4.శిల్ప సంపద యోజన: ఈ పథకం కుల - ఆధారిత చేతివృత్తి నైపుణ్యాలను పునరుద్ధరించడానికి శిక్షణ మరియు వ్యాపారులకు మార్గనిర్దేశం చేస్తుంది. 5.తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థహా(%ంఎఎంఎ)%హాఉపాధి రుణాలు: ఈ పథకం ద్వారా తెలంగాణలో %వాదీజ% యువత నేతృత్వంలోని వ్యాపారాలకు 1 లక్ష వరకు 60%-%80% సబ్సిడీతో రుణాలు అందిస్తున్నారు. (సి)వ్యవస్థాపకత మరియు ఆస్తుల కల్పన 1.విదేశీ స్కాలర్షిప్ యోజనహా(తెలంగాణ) : -ఉన్నత రంగాలలో సమానత్వాన్ని పెంపొందించే చొరవతో ఈ పథకం ద్వారా %దీజ% విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలో విద్య కోసం 20 లక్షల సహాయం అందిస్తున్నారు. 2.కళ్యాణ లక్ష్మి యోజన : %వాదీజ% బాలికల వివాహం కోసం 1,00,116 రూపాయల ఆర్థిక సహాయం ద్వారా బాల్య వివాహాలు మరియు ఆర్థిక అసురక్షితతను తగ్గించడానికి ఇది రూపొందించబడింది. 3.నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాలుహా(తెలంగాణ) : ఇవి వెనుకబడిన తరగతుల యువతకు జౌళి, ఆహార ఉత్పత్తి,రిటైల్,మరియు డిజిటల్ టెక్లో పరిశ్రమ - సంబంధిత నైపుణ్య శిక్షణ అందిస్తాయి. (డి) ప్రభావం మరియు పరిమితులు : సానుకూల ఫలితాలు :- (%ఖ%)తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలలో %దీజ% రెసిడెన్షియల్ స్కూళ్లు విద్యా ప్రమాణాలను ఉన్నతీకరించాయి. (%ఎ%)ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన చేనేత కార్మికులు,కమ్మరుల వంటి %దీజ% కులాలకు అధికారిక రుణం మరియు గుర్తింపును అందిస్తుంది. (%ఇ%)మహిళా-కేంద్రీకృత పథకాలు %దీజ% మహిళలకు రుణం మరియు వ్యాపార అవకాశాలను విస్తరించాయి. 2.నిరంతర సవాళ్లు : (%ఖ%)క్రీమీ లేయర్ ఆధిపత్యం: ఈ పథకాలు యాదవులు,కుర్మీల వంటి ఆధిపత్య %దీజ% లకు ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయి.అదే చాకలి,మత్స్యకారుల వంటి అట్టడుగు సమూహాలు ప్రాతినిధ్యం లేకుండా ఉన్నాయి. (%ఎ%)అవగాహనా రాహిత్యం: అవగాహన లోపం కారణంగా కొమరం భీం,భద్రాద్రి, నాగర్కర్నూల్ జిల్లాలలో ఈ పథకాలు అంతగా అమలు జరగడం లేదు. (%ఇ%)సంస్థాగత పరిమితులు : జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ లక్ష్యాలకు కట్టుబడి లేకపోవడం మరియు నిపుణుల కొరత దాని ప్రభావాన్ని బలహీనపరుస్తుంది. (%ం%)ఉప-వర్గీకరణ అవసరం: జస్టిస్ రోహిణి కమిషన్ %వాదీజ%లలో సమాన పంపిణీ కోసం కోటా విభజనను సూచిస్తుంది... ముగింపు :- తెలంగాణ జనాభాలో వెనకబడిన తరగతుల వారు సుమారు 52% ఉన్నారు (సామాజిక-ఆర్థిక సర్వే,2023).వారి ఉన్నతి అనేది రాష్ట్ర అభివృద్ధి పథంలో కేంద్ర బిందువుగా ఉంది.ఉప-వర్గీకరణ ద్వారా %వాదీజ%లలోని అంతరాలను తగ్గించడం, %ూదీజణజ% యొక్క వ్యాప్తిని విస్తరించడం ద్వారా,సమానత్వం అనేది కేవలం ఆకాంక్షగా కాకుండా,అత్యంత అణగారిన కులాలకు వాస్తవ జీవనంగా మారుతుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో షెడ్యూల్ కులాలు,బీసీలకు రిజర్వేషన్ అమలు పై సమగ్ర నివేదిక... భారతదేశంలో రిజర్వేషన్ విధానం సామాజిక న్యాయం,సమానత్వం సాధించేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన విధానం. షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగలు,ఇతర బీసీలకు విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారి సామాజిక,ఆర్థిక పురోగతికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్ అమలు పై చర్చలు జరుగుతున్నాయి.తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించారు.ఇది చట్టంగా మారితే, తెలంగాణలో మొత్తం రిజర్వేషన్ 66 - 67% కు చేరుకుంటుంది. రిజర్వేషన్ విధానం సామాజిక న్యాయం, సమానత్వం సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ,దీనిని అమలు చేయడంలో కొన్ని సవాళ్లు ఉన్నాయి. రిజర్వేషన్ ప్రయోజనాలు అందరికీ సమానంగా చేరడం లేదని,కొన్ని వర్గాలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించి, సవరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అంటున్నారు.రిజర్వేషన్ ప్రయోజనాలు అందరికీ సమానంగా చేరేలా చూడాలని, రిజర్వేషన్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని వారు సూచిస్తున్నారు.ఇప్పటికైనా బీసీ సంఘాల నాయకులు రాజకీయ అభిచారుల వలె ఉండాలే తప్ప..రాజకీయ వ్యభిచారుల వలె ఉండకూడదని హితవు పలికారు. ప్రశ్నలు: 1.రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించి, సవరించాల్సిన అవసరం ఉందని మీరు భావిస్తున్నారా..? 2.రిజర్వేషన్ ప్రయోజనాలు అందరికీ సమానంగా చేరేలా చూడడానికి ఏమి చేయాలి..? వీక్షకులకు నా యొక్క చిన్న మనవి..మీ యొక్క అభిప్రాయాలను ఈ క్రింది ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో మెసేజ్ రూపంలో తెలుపగలరు...90599 86688

## పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ డిసెంబర్ 13 ( సాక్ష్యం న్యూస్ ):** రెండవ విడతలో ఆదివారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025 లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గీసుకొండ మండలంలోని గీసుగొండ జెడ్పిహెచ్ఎస్, సంగెం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్, దుగ్గొండి మాండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో నల్లబెల్లి మండలంలోని సుమంగలి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థులకు అగ్ని పరీక్ష నేడే

### - విజయలక్ష్మి వరించేది ఎవరినో?




**డిసెంబర్ 13 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టమైన ఎన్నికలు నేడు జరుగుతున్న వేళ సర్పంచ్,వార్డ్ మెంబర్ అభ్యర్థులకు అగ్నిపరీక్ష.ఈ ఎన్నికల్లో విజయలక్ష్మి వరించేది ఎవరినో అంటూ మండల వాసులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అభ్యర్థుల తుది జాబితా విడుదల తర్వాత 12వ తేదీ సాయంత్రం వరకు ప్రచారాలు చేసి ప్రచార గడువు ముగియడంతో ఓటర్లను ప్రసన్న చేసుకోవడానికి తెరవెనక ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా నేడు జరగబోయే ఎన్నికలకు అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధించిన అధికారులు తెలిపారు.

## అచ్యుతం " ఉంగరం " గుర్తుకు ప్రజలలో విశేష ఆదరణ



**ఖానాపురం డిసెంబర్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం అశోక్ నగర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి జాడి అచ్యుతం "ఉంగరం" గుర్తుతో ప్రజలలో ప్రచారం జోరందుకుంది. ప్రజల భాగస్వామ్యంతో అధికార పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీరిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇస్తుండడంతో అచ్యుతం ప్రజల ఆదరణ విశేషంగా లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ప్రజల సమస్యలు పరిష్కారించి ,గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మన ఊరు బిడ్డగా మీ ముందుకు వచ్చి అభ్యర్థిస్తున్నాను 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించండి. రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అశోక్ నగర్ లో యువత కోసం వ్యాయామశాల ఏర్పాటు, విజ్ఞాన్ని పెంపోందించే గ్రంథాలయం ఏర్పాటు , సీసీ రోడ్ల నిర్మాణం ,సైడ్ డ్రైనేజీల నిర్మాణం ,మినీ పంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అశోక్ నగర్ శివాలయం అభివృద్ధి ,ఆహ్లాదమైన పార్కు ఏర్పాటు ,ఇంటింటికి తాగునీటీ సౌకర్యం ,బతుకమ్మ స్థలం వద్ద శాశ్వత లైటింగ్ ,గ్రామంలో సోలార్ విద్యుత్ కు ప్రభుత్వం నుంచి ప్రోత్సహాం, స్మశాన వాటిక స్థలం హద్దులు గుర్తించి అన్ని వసతులతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం , అభివృద్ధి కమిటీతో సమస్యలను పరిష్కారించడం ,యువత ,మహిళలు ,ప్రజల సహకారంతో గ్రామాన్ని అదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సర్పంచ్ గా "ఉంగరం "గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తున్నారు.

## తండాలను ప్రగతి పథంలో నడిపిస్తా

### - సర్పంచ్ అభ్యర్థి గుగులోతు కిషన్



**ఖానాపురం డిసెంబర్ 13 (సాక్ష్యం న్యూస్ ) :** గూడెంలో ప్రజలకు అందుబాటులో ఉండి తండాలను ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఖానాపురం మండలం బోటిమీది తండా బిఅర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు కిషన్ అన్నారు. ఈసందర్భంగా అయన ఇంటింటా ప్రచారం చేస్తూ " ఉంగరం" గుర్తుకు ఓటు వేయాలంటూ వేడుకుంటున్నాడు. బోటిమీదితండా గొల్లగూడెం తండా గిరిజనులు గుగులోతు కిషన్ వల్లే తండాలు అభివృద్ధి జరుగుతుందని కిషన్ కు కేటాయించిన "ఉంగరం"గుర్తు కు జనం జేజేలు పలుకుతున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గుగులోతు కిషన్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బిఅర్ ఎస్ ప్రభుత్వం రానున్నందున తండాలలో శాశ్వత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజలను అభ్యర్థించారు. అర్హులైన అందరికి ఫించన్ లు ,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానన్నారు. బిఅర్ ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో తండాలను గ్రామపంచాయతీగా గుర్తించడం జరిగిందన్నారు. పోడుభూములకు హక్కు పత్రాలు ఇప్పిస్తామన్నారు. గ్రామపంచాయతీ భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. తండాలలో మినరల్ వాటర్ అందిస్తానన్నారు. స్మశాన వాటిక ,పల్లే వనం లో వసతులు కల్పిస్తానన్నారు. గొల్లగూడెం తండా ,బోటిమీదితండాలలో సీసీరోడ్లు నిర్మించి సైడ్ కాలువల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. మంగళావారిపేట గొల్లగూడెం తండా బోటిమీదితండా గుంజెడు రోడ్డు వరకు అలాగే నాజీతండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. తండాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీలో ఫ్రిజర్ బాక్స్ ఏర్పాటు చేసి, ప్రజల భాగస్వామ్యంతో (స్వర్గరథం) వాహనం ఏర్పాటు , కమ్యూనిటి భవనం, ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తండాలలో ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం , హెల్త్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో సోలార్ విద్యుత్ కు ప్రోత్సహం అందిస్తానన్నారు. ప్రజలతో మమెకమై మరింత గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - సర్పంచ్ అభ్యర్థి వల్లె శ్రీనివాస్

**ఖానాపురం డిసెంబర్ 13 (సాక్ష్యం న్యూస్ ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం వల్ల గ్రామాలను ప్రగతి పథంలో నడిపించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని ఖానాపురం మండలం ధర్మరావుపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వల్లె శ్రీనివాస్ అన్నారు. వల్లె శ్రీనివాస్ కు కేటాయించిన " కత్తెర " గుర్తుతో ధర్మరావుపేటలో ఇంటింటా ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓటువేసి సర్పంచ్ గా అశీర్వాదించండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని అభ్యర్థించడంతో ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. ఈసందర్భంగా వల్లే శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేసి చూపించిందన్నారు. సర్పంచ్ గా నేను అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్రూం, పెన్షన్ , ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అందించేందుకు పూర్తి నిబద్ధతతో పని చేస్తానన్నారు. గ్రామ పరిధిలో ఎక్కువగా ఉన్న మసూరిభూమి ,గ్రామకంఠ భూమి,పోడుభూములకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో అన్ని రోడ్లు సీసీరోడ్ల నిర్మాణం ,బుధరావుపేట నుండి ధర్మరావుపేట బొజెర్వు వరకు డబుల్ రోడ్ నిర్మాణం ,పాకాల వాగు నుండి పైపులైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు ,మహిళ శక్తి భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. యువతతో గ్రామ అభివృద్ధి కమిటి ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కారం ,గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు చేపడుతామన్నారు. మన గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చా "కత్తెర" గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని ఈసందర్భంగా ప్రజలను కోరుతున్నారు.



## ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్న నాచారం పోలీసులు



**ఉప్పల్, డిసెంబర్ 13 (సాక్ష్యం)** గంజాయి విక్రయించే ఇద్దరినీ నాచారం పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మైబెల్లి కథనం ప్రకారం. ఎస్ఐ మైబెల్లి, హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు కలిసి రాత్రి నాచారం చౌరస్తాలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బ్లాక్ కలర్ బజాజ్ పుల్సర్ మోటార్‌సైకిల్‌పై సఫెట్ బ్యాగ్‌తో ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు రమేష్ కుమార్ (30), సురేష్ కుమార్ (26) లను అదుపులోకి తీసుకున్నారు. తమ వద్ద పాపీ స్ట్రా ఉందని, ఇతర నిషేధిత పదార్థాలు లేవని చెప్పారు. రమేష్ కుమార్ మంగళ్ రామ్ ద్వారా పాపీ స్ట్రాను కొనుగోలు చేసి హైదరాబాద్ లో ఎక్కువ ధరకు విక్రయించేవాడని, సురేష్ కుమార్ రవాణా పంపిణీకి సహాయం చేశాడని తెలిపారు. వారి వద్ద 14.7 కిలోల పాపీ స్ట్రా, రెండు మొబైల్ ఫోన్లు, పల్సర్ వాహనాని స్వాధీనం చేసుకున్నారు.

## గెలుపు బాటలో మాజీ ఎస్సై పులి వెంకటేశ్వర్లు





**కోదాడ, డిసెంబర్13 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామం రాజకీయంగా ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంటూ ఉంటుంది. ఇక్కడి రాజకీయ పరిణామాలు నిత్యం చర్చనీయాంశంగా మారుతుంటాయి. ఈసారి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో గుడిబండ గ్రామం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకతను సొంతం చేసుకుంది.గ్రామానికి చెందిన మాజీ ఎస్సై పులి వెంకటేశ్వర్లు తన ప్రభుత్వ ఉద్యోగ పదవీకాలం పూర్తికాకముందే గ్రామ ప్రజల సేవ చేయాలనే సంకల్పంతో ఎస్సై ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ బరిలోకి దిగడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వచ్చిన ఆయన నిర్ణయాన్ని గ్రామ ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పులి వెంకటేశ్వర్లు ఎన్నికల బరిలో నిలవడంతో ఆయన గెలుపు అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కూడా పులి వెంకటేశ్వర్లును భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.తాను అధికారంలోకి వస్తే ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శక పాలన అందిస్తానని, గ్రామ అభివృద్ధే తన ధ్యేయమని పులి వెంకటేశ్వర్లు ప్రచారంలో హామీ ఇస్తున్నారు. ఆయన సూటి మాటలు, నిజాయితీతో కూడిన సేవాభావం ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.ఉద్యోగాన్ని త్యాగం చేసి గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన వ్యక్తిగా పులి వెంకటేశ్వర్లు గెలవాలనే చర్చ గుడిబండ గ్రామంలో విస్తృతంగా జరుగుతోంది. ప్రజల విశ్వాసమే తన బలం అంటూ ఆయన ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.

## రామలక్ష్మిపురం గ్రామ ఓటర్ల చూపు సర్పంచ్ అభ్యర్థి తులశమ్మ కన్నారెడ్డి వైపు



**కోదాడ డిసెంబర్ 13 (సాక్ష్యం)** కోదాడ మండలం రామలక్ష్మి పురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ఓటర్ల చూపు సర్పంచ్ అభ్యర్థి గంగిరెడ్డి తులశమ్మ కన్నారెడ్డి మలుతుందని వారు శనివారం ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో ఆమె నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.తులశమ్మ కన్నారెడ్డి గ్రామంలో ప్రతి గడప తట్టుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. లేడీ పర్స్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. ప్రచారంలో మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తులశమ్మ కన్నారెడ్డికి తమ మద్దతు ప్రకటిస్తున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, మహిళా సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు.గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే నాయకురాలిగా తులశమ్మ కన్నారెడ్డిపై గ్రామ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## తాళ్లవెల్లంలో కాంగ్రెస్ హవా



**చిట్యాల డిసెంబర్13(సాక్ష్యం)** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జోగు సురేష్ 106 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడం జరిగింది. అనంతరము సర్పంచ్ అభ్యర్థిని కాంగ్రెస్ జిల్లా నాయకులు వడ్డేపల్లి శ్రీశైలం-సరిత ఘనంగా సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ యువకుడు గ్రామం సమస్యలపై అవగాహన కలిగినటువంటి జోగు సురేష్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినప్పుడే ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయ ప్రజలు ఈరోజు గ్రామ అభివృద్ధి కోసం మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించారూ అన్నారు. సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సమస్యల పరిష్కారం చేస్తూ మౌలిక వసతులను గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీస్ వీధి దీపాలు దాంతోపాటు కమ్యూనిటీ సంబంధించిన భవనాలను నిర్మాణం చేసి గ్రామం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి లక్ష్మయ్య జనగం రవీందర్ జనగాం నరసింహ బిక్షం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాను: కాటం వెంకన్న

**చిట్యాల డిసెంబర్ 13(సాక్ష్యం)** ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాను అని పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ కాటం వెంకన్న అన్నారు.చిట్యాల మండలము పెద్దకాపర్తి గ్రామం లో జరిగిన స్థానిక ఎన్నికలలో మండలంలోని అత్యధికంగాఏడు వందల పై చిలుకు బారి మెజార్టీ సాధించిన సర్పంచ్ కాటం వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యల ప్రాధాన్యంబట్టి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని పురోగతితో నడిపిస్తూ మండలంలోని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రధానంగా ప్రభుత్వం అందజేస్తున్న 6 గ్యారంటీలు నేరుగా లబ్ధిదారునికి అందేలా చేస్తానని గ్రామంలోని మౌలిక వసతులు రోడ్లు మురుగు కాలువలు వీధి దీపాలు మిగిలి ఉన్నవి పూర్తి చేస్తానని అన్నారు. మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించడం యువతకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం లాంటివి చేస్తానని తెలిపారు.ఇంత పెద్ద విజయం అందించిన గ్రామ ప్రజలకు టికెట్ ఇచ్చి నన్ను ప్రోత్సహించిన శాసనసభ్యులు వేముల వీరేషానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



### గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్

– శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్





**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 13 డిసెంబర్** ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాన్గుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. . ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నుంచి 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రారంభం

– ఎన్‌టిఆర్ స్టేడియంలో 11 రోజుల పాటు పుస్తక ప్రదర్శన




**హైదరాబాద్, డిసెంబర్ 13, ( సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ సాహితీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 38 వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ఈ నెల 19 నుంచి 29 వరకు 11 రోజుల పాటు అద్భుత రీతిలో, ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. పుస్తకం విశిష్టత, దాని ప్రయోజనాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే తమ అంతిమ లక్ష్యమని ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు కవి యూకూబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి మాట్లాడారు. పుస్తకాన్ని, దాని ప్రాముఖ్యతను సమాజానికి తెలియజెప్పడంతో పాటు, మంచి సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ఈసారి పుస్తక విక్రయాలు, కొనుగోళ్లతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా.. పుస్తక స్ఫూర్తి కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో బాలోత్సవం ( పిల్లల కోసం ప్రత్యేక సెషన్లతో పాటు పుస్తకావిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు. తాజాగా హైదరాబాద్‌పై జాతీయ స్థాయిలో వచ్చిన పుస్తకాలపై ప్రత్యేక సెషన్ ఉంటుందని తెలిపారు. బాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారిపై ప్రత్యేక సెషన్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పుస్తక ప్రదర్శన ప్రాంగణాలు, వేదికలకు ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా సాహిత్య రంగానికి విశేష కృషి చేసిన ప్రజాకవి అందెశ్రీ, సృజనకారిని అనిశెట్టి రజిత, కొంపల్లి వెంకట్ గౌడ్, ప్రొఫెసర్ ఎస్‌వి.రామారావు, జర్నలిస్ట్ స్వేచ్ఛ ఒటారికర్ పేర్లను కమిటీ చర్చించి, విజ్ఞాపనల తర్వాత నిర్ణయించామన్నారు. బుక్ ఫెయిర్ ప్రాంగణానికి ప్రజాకవి అందెశ్రీ ప్రాంగణంగా పేరు పెట్టామని, ప్రధాన వేదికకు సృజనకారిని అనిశెట్టి రజిత పేరు, పుస్తకావిష్కరణ వేదికకు కొంపల్లి వెంకట్‌గౌడ్, రైటర్స్ పాయింట్ ( రైటర్స్ స్టాల్స్ ) కు ప్రొఫెసర్ ఎస్‌వి.రామారావు పేరు, మీడియా పాయింట్ ( జర్నలిస్ట్ స్టాల్స్ )కు ప్రముఖ దివంగత జర్నలిస్ట్ స్వేచ్ఛ ఒటారికర్ పేర్లను పెట్టడం జరిగిందన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా "ఖానాపురం " ను తీర్చిదిద్దుతా

– సర్పంచ్ అభ్యర్థి దాసరి రమేష్




**ఖానాపురం డిసెంబర్ 13 (సాక్ష్యం న్యూస్ ):** ఆర్థిక బలం లేకపోవచ్చు.. కానీ ఆపద అంటే స్పందించే గుణం.. గ్రామాన్ని అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలనే ఆలోచన మాత్రం మెండుగా ఉందని ఖానాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దాసరి రమేష్ (బిఆర్ ఎస్ ) అన్నారు. ఖానాపురంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ "ఉంగరం" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నాడు. సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాడనే నమ్మకంతో ప్రజలు దాసరి రమేష్ నాయకత్వాన్ని బలపర్చుతున్నారు. ఈసందర్భంగా దాసరి రమేష్ మాట్లాడుతూ ఖానాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గ్రామ ప్రజలు, యువత , నా ఆప్తులు, మీ అందరి మద్దతు వల్ల దృఢమైన నమ్మకంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానన్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలపైన అవగాహన ఉన్న యువకుడిగా.. వాటి పరిష్కారం నా మొదటి కర్తవ్యంగా భావించి వాటిని నెరవేరుస్తానని గ్రామ పెద్దలకు,యువతకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోతులు బెడదను పరిష్కారం చేస్తా. గ్రామానికి ఇంతవరకు జిల్లా స్థాయిలో గాని, రాష్ట్రస్థాయిలో గాని ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు దక్కలేదు. మనందరి ఆలోచనలతో గ్రామ సభ పెట్టి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లి ఉత్తమ గ్రామపంచాయతీగా మన గ్రామాన్ని నిలుపుతా. గ్రామంలో డ్రైనేజీ పనులు ,సీసీరోడ్ల నిర్మాణపు పనులు పూర్తి చేయిస్తా. ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ ప్రదేశాన్నీ సుందరీకరణ పనులు చేసి బతుకమ్మ పండుగకు ప్రత్యేకత చాటుతా. యువకులకు ఆటస్థలం లేక ఇబ్బంది పడుతున్న విషయం.. గతంలో సైతం నేను యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న క్రమంలో కలెక్టర్ గారికి కలిసి వినతిపత్రం సమర్పించిన దాఖలాలు సైతం ఉన్నాయి. గ్రామంలో నెట్ ప్రాక్టీస్ కోసం ఆహ్లాదకరమైన వాతావరణంలో మన గ్రామపంచాయతీ తరఫున ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రధానంగా గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి గుడి రోడ్డు, ముస్లింల ఖబరిస్తాన్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడుతా .గ్రామంలో దాతల సహాయ సహకారాలతో యోగాకు సంబంధించిన క్రీడా పరికరాలను ఏర్పాటు చేస్తా. గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడం. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి గ్రామ పంచాయతీ నిధులు ఆగవు.గ్రామానికి సంవత్సర కాలానికి వచ్చే నిధుల కోసం ముందే గ్రామపంచాయతీ ఆవరణలో మన అందరి సమక్షంలో ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని.. వచ్చే నిధులను ఎలా వాడుకోవాలో ప్రజల ముందు చూపెడతాం.పోటీ పరీక్షల కోసం గ్రంథాలయంలో మరిన్ని బుక్స్ అందుబాటులో ఉంచుతాం. విద్యావంతుడిగా గ్రామంలోని సమస్యలపై అవగాహన ఉన్న యువకుడిగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని.. అట్టి పనులను తూ..చా.. తప్పకుండా నెరవేరుస్తానన హామీ ఇచ్చారు. ఖానాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కి కేటాయించిన "ఉంగరం" గుర్తుకు ఓటు వేసి అశీర్వాదించాలని ఈసందర్భంగా దాసరి రమేష్ వేడుకుంటున్నాడు.

## కొయ్యలగూడెంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం, గ్రామం అభివృద్ధి జరగడం ఖాయం

– చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్

**చౌటుప్పల్ డిసెంబర్ 13 (సాక్ష్యం)** కొయ్యలగూడెం గ్రామంలో ప్రజల స్పందన చూస్తుంటే కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, గ్రామం అభివృద్ధి జరగడం ఖాయమని అర్థమవుతుందని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో మోగుదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో గడపగడప తిరుగుతూ.. ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొయ్యలగూడెం గ్రామంలో ఏడు సంవత్సరముల నుండి స్థానిక ఎన్నికలు లేకపోవడంతో గ్రామంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని అన్నారు. ప్రచారంలో ప్రజల స్పందన చూస్తుంటే మాచర్ల ప్రమీలను అత్యధిక మెజారిటీతో గెలిపించేటట్లు స్పష్టంగా అర్థమవుతుందని దీమా వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మాచర్ల ప్రమీలను గెలిపించినట్లయితే మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివృద్ధి జరుగుతుందని గ్రామ ప్రజలకు సూచించారు.కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యం అవుతుందని ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికిహాధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే లక్షల కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని అప్పులకుంపటిలోకి నెట్టారని, పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు లేని పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో రైతులకు 2 లక్షల రుణ మాఫీ,సాగు నీటి కాల్వల అభివృద్ధి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు పథకం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలుచేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని అలాంటి గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి చెందుతాయని, కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కొయ్యలగూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధికం మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. గత ఏడేళ్ల నుండి స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, గ్రామంలో ఎన్ని సమస్యలు ఉన్నా కూడా వాటన్నిటిని పరిష్కరించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తమ పబ్బం గడుపుకోవడానికి పోటీ చేయడం లేదని, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీర్చడానికి పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు ఒక్కసారి నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మునుగోడు ఎమ్మెల్యే రాజన్న ఆశీర్వాదంతో గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ వీధికి వెళ్లి ప్రచారం నిర్వహించిన ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూస్తుంటే కచ్చితంగా కొయ్యలగూడెం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అర్థమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కొయ్యలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు గోశిక రవి, కానుగుల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.







## ఏపూరులో బిఆర్ఎస్ అభ్యర్థి పాలెం మహేష్ ఘనవిజయం



**చిట్యాల డిసెంబర్ 13(సాక్ష్యం)** చిట్యాల మండలం ఎపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాలెం మహేష్ ఘనవిజయం సాధించి ఏపూరు గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం జరిగింది. శనివారం నాడు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు అభివృద్ధిని జరిగింది అంటే అది కేవలం మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్ పార్టీ వల్ల మాత్రమే అని అన్నారు. అంటే బిఆర్ఎస్ పార్టీ వల్ల మాత్రమే. అదే పందా కొనసాగిస్తూ గ్రామంలో సమస్యలు ప్రాధాన్యత బట్టి ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరిస్తాను. నాకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, అలాగే ఇంత భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్, శంఖ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలలో హస్తం హవా

– చిట్యాల మండలంలో కాంగ్రెస్ 11బిఆర్ఎస్ 5, సిపిఎం 01, కాంగ్రెస్ రెబల్ 01

**చిట్యాల డిసెంబర్ 13(సాక్ష్యం)** చిట్యాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా 18 గ్రామ పంచాయతీలలో 11 కాంగ్రెస్ 11, రెబల్ కాంగ్రెస్01, బిఆర్ఎస్ 05, సిపిఎం 01, పోటా పోటీగా సాగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్దకాపర్తి గ్రామంకాటం వెంకటేశం754, బొంగోని చెరువు గ్రామం కట్ట ఆశయ్య127, చిన్న కాపర్తి గ్రామం ఆవుల సుందరయ్య 455, ఎలికట్ట గ్రామం సాగర్ల యాదమ్మ 691, నేరడ గ్రామం మిర్యాల వెంకటేశం 310, పిట్టంపల్లి గ్రామం అందే అండాలు 249, సుంకనపల్లి గ్రామం ఆవుల సునీత 466, తాళ్లవెల్లంల గ్రామం జోగు సురేష్106, ఉరుమడ్ల గ్రామం సాగర్ల భాను శ్రీ 258, వనిపాకల గ్రామం కొన్రెడ్డిమహిపాల్ రెడ్డి 681, వట్టిమర్తి గ్రామం మేడి శ్రీలత 300 కాంగ్రెస్ (రెబల్) నాగంపల్లి శ్యామ్137 మెజారిటీతో గెలుపొందారు. బిఆర్ఎస్ అభ్యర్థుల విజయంగుండ్రంపల్లి బత్తుల లక్ష్మీ ప్రసన్ననరసింహ85, వెంబావి గుణ గంటి అలివేలు 127, పేరేపల్లి రూపని సోనియా లింగస్వామి180, బోయగుబ్బ రేగుల గడ్డ స్వామి 49, ఎపూర్ పాలెం మహేష్106 సిపిఎం అభ్యర్థి బొంతల చంద్రారెడ్డి 307 మెజార్టీలతో అభ్యర్థులు గెలుపొందారు.

## అనుభవానికి పెద్ద పీట వేసిన సుంకేనపల్లి గ్రామస్తులు

– సుంకనపల్లి గ్రామ సర్పంచ్గా ఆవుల సునీత యాదవ్



**చిట్యాల డిసెంబర్ 13(సాక్ష్యం)** చిట్యాల మండలము సుంకనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల సునీత యాదయ్య యాదవ్ 466 ఓట్ల బారిమెజార్టీతో ఘనవిజయం సాధించడం జరిగింది. విజయానంత్రం ఆయన మాట్లాడుతూ 2007 నుండి రాజకీయాల్లో ఉంటూ పార్టీ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఎన్నో ఒడిధోడుకులు ఎదుర్కొని గ్రామంలో పార్టీని నిలబెట్టి నిరుపేదలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ అధికార పార్టీ ఒత్తిళ్లకు తలకోకుండా కాంగ్రెస్ పార్టీ గ్రామంలోనే కాకుండా మండలంలో కూడా 2019 ఎన్నికలలో జడ్పిటిసిగా పోటీ చేసి ఓడిపోయిన కూడా పార్టీ బలోపేతం మండలంలో పార్టీ ఆదేశానుసారము ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశాను అని అన్నారు. పార్టీ గుర్తించి ఈరోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించింది ప్రజలు నన్ను ఆశీర్వదించారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి సిసి రోడ్ల మురుగు కాల్వల నిర్మాణం విద్యుత్ దీపాలు ఏర్పాటు కృషి చేస్తాను గ్రామంలో సమస్యలు చాలా పేరుకుపోయాయి ప్రాధాన్యత బట్టి ఒకదాని తర్వాత ఒక సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తాను అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అందే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు.

## గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన ఉరుమడ్ల సర్పంచ్, వార్డు సభ్యులు



**చిట్యాల డిసెంబర్ 13(సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నీ శనివారం నాడు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సాగర్ల భానుశ్రీ భిక్షం వార్డు సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాసనమండలి చైర్మన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ కమిటీ నిబద్ధతతో పనిచేసి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇన్చార్జి పట్ల జనార్దన్, కురుపాటి లింగయ్య ,అనంతల శంకర్, ఉయ్యాల మల్లేష్, గుత్తా వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మీ ప్రజా సేవకుడినై పని చేస్తా

– ఎస్ లింగటం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమిడి ప్రదీప్



**చౌటుప్పల్ డిసెంబర్ 13 (సాక్ష్యం)** ప్రజల కోసం నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తానని, తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజలే ముఖ్యమని ఎస్ లింగటం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ అన్నారు. శనివారం గ్రామంలో ప్రజలతో మమేకమై ఇంటింటికి తిరుగుతూ అక్క, చెల్లి, అన్న, తమ్ముడు, అవ్వ, తాత మీరే నాకు దేవుళ్ళు మీ ఓటు నాకు ఆశీర్వాదమని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రదీప్ జీ మాట్లాడుతూ.. మీ బిడ్డగా.. మీ సోదరుడిగా ఆధరించి కత్తెర గుర్తుపై ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సహకారంతో లింగోటం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. పుట్టినప్పటినుంచి ఇప్పటివరకు గ్రామంలోనే ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ.. ప్రజల మధ్య ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్నానని నా లాంటి నాయకులను గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. నీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు. ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ప్రజలకు భరోసనిచ్చారు. హౌ హౌ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో రాష్ట్రం సంక్షేమ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నుండి అధిక నిధులు రావాలని, నిధులు అధికంగా రావాలంటే అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతినిధులు ప్రభుత్వంతో మాట్లాడి అధిక నిధులు తీసుకొస్తారని తద్వారా గ్రామాలు అభివృద్ధి మరింతగా జరుగుతుందని అన్నారు. ఇతర నాయకులను గెలిపిస్తే నిధులు తీసుకురావడంలో విఫలమవుతారని, ప్రభుత్వంతో కలిసి పని చేయలేరని అన్నారు. దీంతో గ్రామాలలో సంక్షేమం కుంటు పడుతుందని అన్నారు. కావున లింగోటం గ్రామ ప్రజలు ఒకసారి ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థి నైన నన్ను గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## సర్పంచ్ ఎన్నికల బరిలో ఎంబీబీఎస్ విద్యార్థిని

**హైదరాబాద్ డిసెంబర్ 13(సాక్ష్యం)** తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ రేపు (ఆదివారం) జరగనుంది. మొత్తం 4,332 పంచాయతీలకు గాను.. 415 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 3,911 పంచాయతీలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో.. వికారాబాద్ జిల్లా, దొంగ ఎన్కేపల్లి గ్రామంలో ఎంబీబీఎస్ విద్యార్థిని శ్రీయ రెడ్డి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. ప్రజా సేవ లక్ష్యంగా.. యువతకు స్వయం ఉపాధి కల్పించే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని ఆమె తెలిపారు. పట్టణాల నుంచి ఓటర్లు స్వగ్రామాలకు తరలిరావడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల హవా కొనసాగుతోంది. రాష్ట్రంలో రెండో విడత ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో.. రాజకీయాలపై యువత ఆసక్తి చూపుతూ ఎన్నికల బరిలోకి దిగుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. వికారాబాద్ జిల్లాలో ఎంబీబీఎస్ విద్యార్థిని సర్పంచ్ పదవికి పోటీ చేయడం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని దొంగ ఎన్కేపల్లి గ్రామంలో ఈ నెల 17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల బరిలో ఎంబీబీఎస్ విద్యార్థిని శ్రీయ రెడ్డి పోటీ పడుతున్నారు. సమాజ సేవ సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో పోటీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనేది తన ప్రధాన లక్ష్యమని శ్రీయ స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు.. కార్పొరేట్ ఆసుపత్రులలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. తమ కుటుంబీకులు పదవులతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం సేవ చేస్తూనే ఉన్నారని.. నిరుపేదలకు సహాయం చేయడానికి ముందుంటామని ఆమె పేర్కొన్నారు.

**రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు..**

తెలంగాణలో ఆదివారం (రేపు) రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీని కోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే.. 415 గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. మరో 5 చోట్ల నామినేషన్లు లేకపోవడంతో అక్కడ ఎన్నికలు జరగడం లేదు. ఏకగ్రీవాలు కాకుండా.. మిగిలిన 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. అధికారులు ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. రెండో దశ పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి పట్టణాలలో నివసిస్తున్న ప్రజలు తమ స్వగ్రామాలకు పెద్ద ఎత్తున బయలుదేరారు. దీంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. ప్రజలు ఉత్సాహంగా తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడానికి సిద్ధమయ్యారు. శ్రీయ రెడ్డి వంటి చదువుకున్న యువత.. కేవలం వృత్తిని మాత్రమే కాకుండా, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం స్థానిక పాలనలో సానుకూల మార్పులకు దారి తీస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు కూడా అభ్యర్థి విద్యార్హతలు, సేవా దృక్పథానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

## లక్కంటే వీరిదే బ్రో.. ఒకే కుటుంబంలో ముగ్గురు సర్పంచ్‌లుగా గెలుపు

**ఆదిలాబాదు డిసెంబర్ 13(సాక్ష్యం)** తెలంగాణ తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఆదిలాబాద్ జిల్లాలో అరుదైన సంఘటన జరిగింది. ఇంద్రవెల్లి మండలానికి చెందిన అమర్ సింగ్ తిలావాత్ కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సర్పంచ్‌లుగా విజయం సాధించారు. జమునా నాయక్ ధనోరా (బీ) సర్పంచ్‌గా గెలవగా.. ఆమె తోడికోడలు రోమా శంకర్ గూడకు, చిన్నమామ కుమారుడు జాదవ్ లఖన్ ఎమానుకుంటకు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో నలుగురు వార్డు మెంబర్‌లు కూడా విజయం సాధించారు. ఒకే కుటుంబం నుంచి ఏడు పదవులు దక్కడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో.. ఫలితాలలో కొన్ని ఆసక్తికర సంఘటనలు వెలుగు చూశాయి. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన సంఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సర్పంచ్‌లుగా, మరో నలుగురు వార్డు మెంబర్‌లుగా విజయం సాధించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,230 గ్రామాల్లో పోలింగ్ జరిగింది. అధికారికంగా ప్రకటించిన ఫలితాల ప్రకారం..

**పార్టీ మద్దతుదారులు విజయం సాధించిన స్థానాలు**

**కాంగ్రెస్ పార్టీ (Congress) 2,425 స్థానాలు**

**బీఆర్ఎస్ (BRS) 1,168 స్థానాలు**

**బీజేపీ (BJP) 189 స్థానాలు**

**స్వతంత్రులు (Independents) 01 స్థానాలు**

ఆదిలాబాద్ జిల్లాలో ఒకే కుటుంబం నుంచి ఏకంగా ముగ్గురు సర్పంచ్‌లు విజయం సాధించడం అరుదైన రాజకీయ పరిణామంగా చెప్పవచ్చు. ఈ విజయం సాధించిన వారంతా 1978లో బోథ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన అమర్ సింగ్ తిలావాత్ కుటుంబానికి చెందినవారు కావడం విశేషం. వారి బలమైన రాజకీయ నేపథ్యం, స్థానిక సంబంధాలు ఈ విజయానికి దోహదపడ్డాయని తెలుస్తోంది. జమునా నాయక్.. ఇంద్రవెల్లి మండలం, ధనోరా (బీ) పంచాయతీకి సర్పంచ్‌గా గెలుపొందారు. రోమా.. శంకర్ గూడ పంచాయతీకి జమునా నాయక్ తోడికోడలు అయిన రోమా సర్పంచ్‌గా విజయం సాధించారు. జాదవ్ లఖన్.. ఎమానుకుంట పంచాయతీలో జమునా నాయక్ చిన్నమామ కుమారుడు జాదవ్ లఖన్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అంతేకాకుండా.. ఈ కుటుంబానికి చెందిన జమునా నాయక్ కుమార్తె అనురాధ ధనోరా (బీ) 9వ వార్డులో, భర్త హీరాలాల్ శంకర్ గూడ 4వ వార్డులో విజయం సాధించారు. వీరితో పాటు మరో నలుగురు కుటుంబ సభ్యులు కూడా వార్డు మెంబర్లుగా విజయం సాధించడం ద్వారా, ఒకే కుటుంబం ఏకంగా ఏడు పదవులను దక్కించుకోవడం రికార్డుగా నిలిచింది. సాధారణంగా ఒక సర్పంచ్ పదవి కోసమే తీవ్రమైన పోటీ ఉంటుంది. అలాంటిది ఒకే కుటుంబం మూడు సర్పంచ్ పదవులతో పాటు.. పలు వార్డు మెంబర్ పదవులను గెలుచుకోవడం ద్వారా స్థానిక రాజకీయాలపై ఈ కుటుంబానికి ఉన్న బలమైన పట్టు, ప్రజాదరణ స్పష్టమవుతోంది. ఈ విజయం స్థానిక నాయకత్వానికి మరియు కుటుంబ రాజకీయ చరిత్రకు దక్కిన గౌరవంగా స్థానికులు అభివర్ణిస్తున్నారు.

## హైదరాబాద్‌లో దక్షిణాసియాలోనే 72 అంతస్తుల్లో అతి ఎత్తైన భవనం

**హైదరాబాద్ డిసెంబర్ 13(సాక్ష్యం)** హైదరాబాద్ ఇక విశ్వనగరంగా మారుతోంది. ఘట్‌కేసర్ ప్రాంతంలో 72 అంతస్తుల భారీ భవనం రాబోతోంది. ఇది దక్షిణాసియాలోనే అతి పెద్ద భవనంగా నిలవనుంది. డాన్సింగ్ డెఫోడైల్ థీమ్‌తో, గాలిలో మెలికలు తిరుగుతున్నట్టుగా కనిపించే ఈ భవనం, అగ్నిప్రమాద నివారణకు పటిష్ఠమైన చర్యలతో నిర్మించబడుతోంది అని రాష్ట్ర ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీ తెలిపారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఇది ఒక సంచలనం కానుందని అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతుంది. నగరంలో అనేక దిగ్గజ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు కొలువుదీరాయి. నాలుగు రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఇక నగరంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధి గురించి ఎంత చెప్పినా తక్కువే. భారీ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో నగరంలో అతి పెద్ద బిల్డింగ్ నిర్మించబోతున్నారని సమాచారం. ఈ భవనం దక్షిణాసియాలోనే అతి పెద్ద బిల్డింగ్‌గా నిలవబోతుంది అంటున్నారు. హైదరాబాద్ నగరంలో దేశంలోనే కాదు.. దక్షిణాసియాలోనే అతి పెద్ద భవనాన్ని నిర్మించబోతున్నారని సమాచారం. హైదరాబాద్ నగర శివారులోని.. ఘట్‌కేసర్ ప్రాంతంలో 72 అంతస్తుల ఎత్తైన భవనాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఈ ఎత్తైన బిల్డింగ్నిర్మాణ అనుమతుల కోసం ఓ నిర్మాణ సంస్థ.. ఇప్పటికే అగ్నిమాపక శాఖను సంప్రదించిందని తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీ తెలిపారు. హైటెక్‌సిటీలోని ఓ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన 'ఫైర్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో త్వరలోనే నిర్మించబోయే భారీ ప్రాజెక్టుల వివరాలు వెల్లడిస్తూ.. ఈ బిల్డింగ్ గురించి ప్రస్తావించారు. ఈ నిర్మాణం పూర్తయితే దక్షిణాసియాలో ఇదే ఎత్తైన భవనంగా రికార్డు క్రియేట్ చేయనుంది అని తెలిపారు. ఈ బిల్డింగ్‌ని నిర్మించబోయే నిర్మాణదారులు.. ఈ భవనంలో ప్రతి 30 అంతస్తులకు నిర్మాణాన్ని మారుస్తారని తెలిపారు. ఈ బిల్డింగ్‌ని 'డాన్సింగ్ డెఫోడైల్' థీమ్‌తో నిర్మిస్తున్నారని వెల్లడించారు. దూరం నుంచి ఈ బిల్డింగ్‌ని చూస్తే.. ఈ భవనం స్థిరంగా కాకుండా, గాలిలో మెలికలు తిరుగుతున్నట్టుగా భ్రమ కలిగిస్తుందన్నారు. ఈ భారీ భవనంలో అగ్నిప్రమాదాల నివారణకు సంబంధించిన పటిష్ఠమైన చర్యలను ప్లాన్‌లో పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఇక తాజాగా శుక్రవారం నాడు హైదరాబాద్‌లో అతి పెద్ద మాల్ లేక్ షోర్ ప్రారంభించారు. గతంలో లూలూ మాల్ ప్రారంభంలో ఎలాంటి రద్దీని చూశారో.. నిన్న కూడా అదే మాదిరి జనాలు ఎగబడ్డారు. అందుకు ప్రధాన కారణం మొదటి వెయ్యి మందికి ఫ్రీ కూపన్లు, ఓచర్లు ఇస్తామని ప్రకటించారు. దీంతో జనాలు భారీగా ఎగబడ్డారు.

## ప్రజాపాలనలో ఇంటి కోసం అప్లయ్ చేసుకున్నారా..?

## లక్కీడ్రా ద్వారా డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయింపు



**ఆదిలాబాదు డిసెంబర్ 13(సాక్ష్యం)** ఆదిలాబాద్ జిల్లాలో ప్రతిష్ఠాత్మక రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో అనూహ్య సమస్య ఎదురైంది. లక్కీ డ్రాలో ఎంపికైన 618 మంది లబ్ధిదారులలో 176 మందిని సంప్రదించలేకపోవడంతో..వారి స్థానంలో కొత్త అర్హులకు ఇళ్ల కేటాయింపునకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రతిష్టాత్మకమైన రెండు పడక గదుల ఇళ్ల (2%దీఎఖ%) కేటాయింపు ప్రక్రియ ఆదిలాబాద్ జిల్లాలో కొలిక్కి వస్తోంది. గతంలో నిర్వహించిన లక్కీ డ్రాలో ఎంపికైన లబ్ధిదారులతో పాటు, ఇటీవల ప్రారంభించిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న అర్హులను గుర్తించి, ఇంటి కేటాయింపు కోసం అధికారులు తుది జాబితాను సిద్ధం చేస్తున్నారు. అయితే ఈ ప్రక్రియలో అనూహ్యమైన సమస్య ఎదురైంది. గతంలో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన మొత్తం 618 మంది లబ్ధిదారుల స్థితిగతులపై సర్వే నిర్వహించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది. ఈ సర్వేను క్షేత్రస్థాయిలో నిర్వహించడానికి వార్డు అధికారులు ప్రయత్నించగా.. వారిలో 176 మంది లబ్ధిదారులు ఇప్పటిదాకా అందుబాటులోకి రాలేదు. రెండున్నరేళ్ల కిందట దరఖాస్తులో ఇచ్చిన చిరునామాలు దొరకకపోవడం, ఫోన్ నెంబర్లు పనిచేయకపోవడం, కొందరు చనిపోవడం, మరికొందరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోవడం వంటి కారణాల వల్ల ఈ లబ్ధిదారుల వివరాలు అధికారులకు లభ్యం కావడం లేదు. దీంతో వార్డు అధికారులు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించారు. ఆదిలాబాద్ బల్దియా పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం రెండు ప్రధాన ప్రాంతాలను ఎంచుకున్నారు. 170 కాలనీలో 222 గృహాలను (రూ.11.76 కోట్లతో) కేఆర్‌కే కాలనీలో 760 ఇళ్లతో సహా మొత్తం 982 గృహ సముదాయాలను (రూ.40.28 కోట్లతో) జీ ప్లస్–2 తరహాలో నిర్మించారు. ఈ ఇళ్లు నిర్మించి అయిదేళ్లకు పైగా అయినప్పటికీ కనీస మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు కల్పించడంలో జాప్యం జరగడంతో ఇవి నిరుపయోగంగా ఉన్నాయి. లబ్ధిదారులు ఇళ్లపై అనాసక్తి చూపడానికి ఇదే ప్రధాన కారణం. అపార్ట్‌మెంట్ తరహా నివాసాల కంటే కొందరు లబ్ధిదారులు తమ సొంత స్థలాల్లో కొత్త ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. 2023 మే నెలలో నిర్వహించిన లక్కీ డ్రాలో మొత్తం 982 ఇళ్లలో 618 ఇళ్లకు మాత్రమే లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇప్పుడు.. సర్వేకు అందని 176 మంది లబ్ధిదారుల స్థానంలో ప్రజాపాలన దరఖాస్తుదారులు సహా ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఈ ఇళ్లను కేటాయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు అందగానే ఖాళీగా ఉన్న ఇళ్ల కేటాయింపును వేగవంతం చేసే అవకాశం ఉంది, తద్వారా నిరుపేదలకు సొంతింటి కల సాకారమవుతుందని భావిస్తున్నారు.

## ఉద్యోగులకు బిగ్‌షాక్ ఇచ్చిన కలెక్టర్.. 182 మంది సస్పెండ్..

**ఆదిలాబాదు డిసెంబర్ 13(సాక్ష్యం)** సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకున్నారు. మొదటి విడత ఎన్నికల విధులకు హాజరు కాని 182 మంది ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఆమె ఉత్తర్వులు జారీ చేశారు. సిద్ధిపేట, గజ్వేల్ డివిజన్‌ల పరిధిలోని ఏడు మండలాల్లో (దౌల్తాబాద్, రాయపోల్, గజ్వేల్, జగదేవ్‌పూర్, మర్కుక్, ములుగు, వర్గల్) పోలింగ్ జరిగింది. జిల్లాలో 88.05% పోలింగ్ నమోదైంది. అత్యంత ముఖ్యమైన విధులకు నిర్లక్ష్యం వహించినందుకే ఈ సస్పెన్షన్ వేటు వేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల విధులకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులకు గైర్హాజరు కావడంపై కలెక్టర్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సిద్ధిపేట జిల్లా పరిధిలోని రెండు డివిజన్లలో జరిగాయి. సిద్ధిపేట, గజ్వేల్ డివిజన్ల పరిధిలో ఎన్నికలు జరిగాయి. మొత్తం ఏడు మండలాల్లో.. దౌల్తాబాద్, రాయపోల్ (సిద్దిపేట డివిజన్), గజ్వేల్, జగదేవ్‌పూర్, మర్కుక్, ములుగు, వర్గల్ (గజ్వేల్ డివిజన్) %-% పోలింగ్ జరిగింది. జిల్లాలోని ఈ ఏడు మండలాల్లో మొత్తం 88.05 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలోని మొత్తం 163 గ్రామ పంచాయతీలకు గాను.. 16 పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో, మిగిలిన 147 గ్రామాలకు పోలింగ్ నిర్వహించారు. ఇందులో 149 సర్పంచ్, 1208 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. సాధారణంగా ఎన్నికల విధులు అనేది అత్యంత ముఖ్యమైన విధి. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగడానికి ఎన్నికల సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావాలి. ఎన్నికల విధులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, 182 మంది ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడం అనేది విధి నిర్వహణలో నిర్లక్ష్యం కిందకు వస్తుంది. కలెక్టర్ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం.. మిగిలిన ఉద్యోగులకు ఒక ముఖ్యమైన సందేశాన్ని పంపుతుంది. భవిష్యత్తులో ఎన్నికల విధులు లేదా ఇతర ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాలకు నిర్లక్ష్యం వహిస్తే, కఠిన చర్యలు ఉంటాయని ఈ నిర్ణయం స్పష్టం చేసింది. సిద్ధిపేట జిల్లాతో సహా రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో మొత్తం 3,834 గ్రామాల్లో పోలింగ్ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 53.57 లక్షల ఓటర్లకు గాను. 45.15 లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 84.28 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధిక పోలింగ్ శాతం యాదాద్రి భువనగిరి జిల్లాలో (92.88%) నమోదు కాగా.. అత్యల్పంగా భద్రాద్రి జిల్లాలో (71.79%) నమోదైంది. ఇటీవల జిల్లాలో ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ మెడికల్ ఆఫీసర్‌తో సహా పలువురు సిబ్బంది గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వారి నెల శాలరీలో ఒక రోజు జీతం కట్ చేసిన విషయం తెలిసిందే.



# భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన

## మూడో టీ20లో భారత్ ఘన విజయం

## 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విక్టరీ

మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ పర్యాటక జట్టు దక్షిణాఫ్రికాను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ధర్మశాలలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇండియా మొదట బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో దక్షిణాఫ్రికా జట్టును 117 పరుగులకే ఆలౌట్ చేశారు. టార్గెట్ ఛేదించడానికి దిగిన భారత బ్యాట్స్‌మెన్ 25 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించారు. దీంతో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 2–1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 118 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడుతూ మంచి ప్రారంభం ఇచ్చారు. గిల్–అభిషేక్ కలిసి 5 ఓవర్లలో భారత్‌ను 60 పరుగులకు చేర్చారు. అభిషేక్ భారీ షాట్ ఆడబోయి ఎయిడెన్ మార్క్‌రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. అభిషేక్ 18 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఇందులో 3 సిక్సర్లు, 3 ఫోర్లు ఉన్నాయి. అభిషేక్ శర్మ ఔటయ్యే సమయానికి, 5.2 ఓవర్లలో భారత్ 60 పరుగులు చేసింది. ఆ తర్వాత భారత బ్యాటర్లు తాబేలు నడకలా నెమ్మదిగా పరుగులు చేశారు. మొదటి 5 ఓవర్లలో ఇండియా 12 రన్ రేట్‌తో స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించగా, తర్వాతి 40 పరుగులు (60 నుంచి 100 పరుగుల వరకు) చేయడానికి భారత బ్యాట్స్‌మె 53 బంతులు ఆడారు. టీ20 జట్టు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌లో 28 పరుగులు చేసినా, అందుకోసం 28 బంతులు తీసుకున్నారు. 18 ఇన్నింగ్స్‌లు ఆడిన తర్వాత కూడా టీ20ల్లో శుభ్‌మన్ గిల్ అర్ధసెంచరీ కోసం ఎదురుచూపులు ముగియలేదు. లో స్కోరింగ్ మ్యాచులో వేగంగా పరుగులు చేయలేకపోయాడు. మరోవైపు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి 10 పరుగుల మార్కును దాటినా, ఈసారి కూడా సూర్య నుంచి మంచి ఇన్నింగ్స్ రాలేదు. భారత కెప్టెన్ సూర్య 12 పరుగులకే ఔటయ్యాడు. అంతకుముందు భారత బౌలర్లు సమష్టిగా రాణించడంతో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు 117 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకోవడం కలిసొచ్చింది. భారత బౌలర్లు అద్భుతంగా రాణించి దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ పరుగులు చేయకుండా కట్టడి చేశారు. భారత్ తరఫున బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్‌లను పరుగులు చేయకుండా బాగా ఇబ్బంది పెట్టారు. ఇద్దరూ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఒక పరుగు వద్దే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది దక్షిణాఫ్రికా. 7 పరుగులకే కీలక మైన డికాక్, రెజా హెండ్రిక్స్, డెవాల్డ్ బ్రెవిస్ వికెట్లు కోల్పోగా.. 30 పరుగుల వద్ద ట్రిస్టన్ స్టబ్స్ ఔటయ్యాడు. దాంతో సఫారీలు 100 చేస్తారా అనిపించింది. ముఖ్యంగా, 'బర్త్‌డే బాయ్' కుల్దీప్ యాదవ్ కూడా చక్కగా రాణించి రెండు వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ హాఫ్ సెంచరీ (46 బంతుల్లో 61 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో సఫారీలు పరువు దక్కించుకున్నారు. డోనోవాన్ ఫెరీరా 20 పరుగులు చేయగా, ఆన్రిచ్ నోర్జే 12 పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో అర్షదీప్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ తలో 2వికెట్లు తీశారు. హార్దిక్ పాండ్యా, శివం దుబేలకు ఒక వికెట్ దక్కింది. ట్రిస్టన్ స్టబ్స్ వికెట్ తీయడం ద్వారా హార్దిక్ పాండ్యా టీ20 అంతర్జాతీయ ఫార్మాట్‌లో 100 వికెట్లు తీసిన మూడో భారతీయ బౌలర్‌గా రికార్డు నెలకొల్పారు. ఆయన కంటే ముందు అర్ష్‌దీప్ సింగ్ (108 వికెట్లు), జస్ప్రీత్ బుమ్రా (101 వికెట్లు) ఈ ఘనత సాధించారు. పాండ్యా ఇప్పటివరకు తన టీ20 కెరీర్‌లో 1939 పరుగులు చేయడంతో పాటు 100 వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. మరో 61 పరుగులు చేస్తే ప్రపంచంలో 2 వేల పరుగులు, 100 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలవనున్నాడు.

### సర్ఫరాజ్ ఖాన్ విధ్వంసం..

#### 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ!

ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు టీమిండియా బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై తరఫున బరిలోకి దిగిన సర్ఫరాజ్ ఖాన్.. ఆదివారం హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మొత్తం 25 బంతులాడి 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 64 పరుగులు చేశాడు. సరిగ్గా మినీ వేలానికి రెండు రోజుల ముందే సర్ఫరాజ్ ఖాన్ తన హిట్టింగ్‌తో ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించాడు. గతేడాది మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచిన సర్ఫరాజ్ ఖాన్.. తాజా ఇన్నింగ్స్‌తో ఈసారి అమ్ముడుపోయే అవకాశాలను మెరుగుపర్చుకున్నాడు. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా ఐపీఎల్ 2026 మినీ వేలం జరగనున్న సంగతి తెలిసిందే. సర్ఫరాజ్ ఖాన్‌కు తోడుగా యశస్వి జైస్వాల్(50 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 101) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో ముంబై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో



ముందుగా బ్యాటింగ్ చేసిన హర్యానా నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 234 పరుగులు చేసింది. కెప్టెన్ అంకిత్ కుమార్(42 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 89), నిషాంత్ సింధు(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం ముంబై 17.3 ఓవర్లలోనే 6 వికెట్లకు 238 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఐపీఎల్ 2026 మినీ వేలంలో సర్ఫరాజ్ ఖాన్‌ను ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసే అవకాశం ఉంది. సర్ఫరాజ్ ఖాన్ రూ.75 లక్షల కనీస ధరతో వేలానికి అందుబాటులో ఉన్నాడు. అతి తక్కువ పర్స్ విలువ కలిగిన ముంబై ఇండియన్స్.. సర్ఫరాజ్ ఖాన్‌ను బ్యాకప్ ప్లేయర్‌గా తీసుకునే ఛాన్స్ ఉంది. ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టిన సర్ఫరాజ్ ఖాన్ ఏకంగా 13 కిలోల బరువు తగ్గి సన్నగా మారిపోయాడు.



# ఆసియా కప్‌లో పాకిస్తాన్‌ను చిత్తుచేసిన భారత్

## 90 పరుగులతో ఘన విజయం

పాకిస్తాన్‌ను 90 పరుగుల తేడాతో భారత్ ఓడించింది. పురుషుల అండర్–19 ఆసియా కప్ మ్యాచ్ దుబాయ్‌లో జరిగింది. ఇందులో ఇండియా మొదట బ్యాటింగ్ చేసి 240 పరుగులు చేసింది. టార్గెట్ ఛేదించడానికి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ మొత్తం జట్టు 150 పరుగులకు ఆలౌట్ అయింది. 90 పరుగుల తేడాతో భారీ విజయంతో భారత్ దాదాపు సెమీ–ఫైనల్‌కు చేరుకుంది. బౌలింగ్‌లో భారత్ తరఫున దీపేష్ దేవేంద్రన్ 3 వికెట్లు తీసి సత్తా చాటాడు. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలన్న పాకిస్తాన్ నిర్ణయం ఆ జట్టుకే ప్రతికూలంగా మారింది. ఆరోన్ జార్జ్ 85 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ సహాయంతో భారత జట్టు 240 పరుగుల మోస్తరు స్కోరు నమోదు చేసింది. ఇండియా పూర్తి 50 ఓవర్లు ఆడలేకపోయింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 5 పరుగులు మాత్రమే చేయగా, కెప్టెన్ ఆయుష్ మాత్రే కూడా 38 పరుగులకు పెవిలియన్ చేరాడు. భారత్ సాధారణ స్కోరు చేసిందని, పాక్ ఈజీగా ఛేజ్ చేస్తుందని అంతా అనుకున్నారు. కానీ బౌలింగ్ లోనూ భారత్ అదరగొట్టడంతో దాయాది పాక్‌కు అండర్ 19 దశలోనూ మరో ఓటమి తప్పలేదు. 241 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్ జట్టుకు ఆరంభం నుంచే కష్టాలు మొదలయ్యాయి. బౌలర్ దీపేశ్ దేవేంద్రన్ పాకిస్తాన్ జట్టు టాప్ ఆర్డర్‌ను కకావికలం చేశాడు. పాకిస్తాన్ జట్టు 30 పరుగులు చేరుకోవడంలోపే 4 కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది.

పాకిస్తాన్ కెప్టెన్ ఫర్హాన్ యూసుఫ్ కొంతసేపు క్రీజులో నిలదొక్కుకున్నప్పటికీ, 23 పరుగులు చేసి ఔటయ్యాడు. హుజైఫా అషాన్ కలిసి కెప్టెన్ ఫర్హాన్ యూసుఫ్ 47 పరుగులు జోడించాడు. అషాన్ 70 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడినా మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించకపోవడంతో తన జట్టుకు విజయాన్ని అందించలేకపోయారు. పాకిస్తాన్ జట్టు చివరి 4 వికెట్లను కేవలం 21 పరుగుల తేడాతో కోల్పోయింది. భారత్ తరఫున దీపేశ్ దేవేంద్రన్ ఏడు ఓవర్లలో కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. కనిష్క్ చౌహాన్ కూడా 3 వికెట్లు తీశాడు. చౌహాన్ 10 ఓవర్లలో కేవలం 33 పరుగులు మాత్రమే ఇచ్చాడు. కిషన్ కుమార్ సింగ్ 2 వికెట్లు తీయగా, ఖిలన్ పటేల్, వైభవ్ సూర్యవంశీ తలో వికెట్ పడగొట్టారు. పురుషుల అండర్–19 ఆసియా కప్‌లో గ్రూప్–ఏ లో భారత్ ఆడిన రెండు మ్యాచుల్లో విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో ఇండియా యూఏఈని 234 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఆ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 95 బంతుల్లోనే 171 పరుగులు చేయడం తెలిసిందే. గ్రూప్–ఏ లో పాకిస్తాన్ మరో విజయం సాధించినా లేదా మరేదైనా జట్టు 4 పాయింట్లకు చేరుకున్నా కూడా, భారత్ సాధించిన మెరుగైన నెట్ రన్ రేట్ (ం3.240) ను దాటడ ఆ జట్లకు అంత తేలిక కాదు. కనుక భారత్ సెమీఫైనల్‌లో బెర్త్ దాదాపు ఖాయమైనట్లే. అండర్–19 ఆసియా కప్ లీగ్ దశలో భారత్ చివరి మ్యాచ్ మంగళవారం (డిసెంబర్ 16) నాడు మలేషియాతో జరగనుంది.ం

# వరుసగా వికెట్లు కోల్పోవడం ఓటమిని శాసించింది

భారత బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో పాటు వరుసగా వికెట్లు కోల్పోవడం తమ ఓటమిని శాసించిందని సౌతాఫ్రికా టీ20 కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ తెలిపాడు. తమ జట్టు 140–150 పరుగల లక్ష్యాన్ని నమోదు చేసి ఉంటే మ్యాచ్ కనుగొనాలి. భారత్ మా కంటే మెరుగైన ప్రదర్శన చేసింది. ఈ గెలుపు క్రెడిట్ వారిదే. వారు మాకు పరుగులు చేసే అవకాశం ఇవ్వలేదు. నేను ఇన్నింగ్స్‌ను చివరి వరకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించాను. ఒకవేళ నేను జట్టుకు 140–150



మరింత రసవత్తరంగా సాగేదని అభిప్రాయపడ్డాడు. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగిన మూడో టీ20లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన మార్క్‌రమ్ బ్యాటింగ్ వైఫల్యం విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. భారత బౌలర్లతో పాటు అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ తమ పతనాన్ని శాసించిందని అభిప్రాయపడ్డాడు. బ్యాటింగ్‌కు కఠినమైన పరిస్థితులు. భారత బౌలర్లు సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేశారు. మేం వరుసగా 4–5 వికెట్లు కోల్పోయాం. భారత బౌలర్లకు క్రెడిట్ ఇవ్వాలి. టెస్ట్ మ్యాచ్ డెలివరీలు వేసారు. వాటిని ఎదుర్కోవడం సవాల్‌గా మారింది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే.. వాటిని ఎదుర్కోవడానికి, తిరిగి ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురావడానికి కావాల్సిన మార్గాలు పరుగుల స్కోర్ అందించి ఉంటే మ్యాచ్ మరింత రసవత్తరంగా జరిగేది. డెత్ ఓవర్లలోనే నేను ఔటైన బంతి భారీ షాట్ కొట్టగలిగేదే. ఈ మ్యాచ్ గురించి మేం ఎక్కువగా ఆలోచించడం లేదు. కానీ ఇలాంటి పరిస్థితులు ఎదురైతే వాటిని తిప్పికొట్టే మార్గాలను సిద్ధం చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో టార్గెట్ చేయాలనుకునే బౌలర్‌ను ఎంచుకోవాలి. అందరిపై ఎదురుదాడి చేయకుండా ఒక్క బౌలర్‌పై మాత్రమే విరుచుకుపడాలి. భారత్ ఆరంభం బాగుంది. వారు ఎప్పుడూ స్పష్టమైన ప్రణాళికతో ఆడుతున్నారు. ఈ క్రెడిట్ పూర్తిగా అభిషేక్ శర్మదే. అతను అద్భుతంగా ఆడాడు. ఆరంభంలో మేం సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదు. దాంతో భారత్ పవర్ ప్లేలోనే 60 ప్లస్ రన్స్ చేసింది. ఆ తర్వాత మేం అద్భుతంగా బౌలింగ్ చేసి పుంజుకున్నాం. మంచి లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయడం ద్వారా ఆటను సాగదీసాం. ఇది ఒక సానుకూల అంశం.'అని మార్క్‌రమ్ చెప్పుకొచ్చాడు.

### డొమెస్టిక్‌లోకి కింగ్ కోహ్లీ రీ ఎంట్రీ

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత్ పర్యటన వేళ టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన సతీమణి అనుష్క శర్మతో భారత్‌కు రావడం ప్రాధాన్యత సంతరింతచుకుంది. ఇటీవల సౌతాఫ్రికాతో వన్డే సిరీస్



అనంతరం విరాట్ లండన్‌కు వెళ్లిపోయాడు. తాజాగా అనుష్కతో కలిసి భారత్‌కు వచ్చాడు. దీంతో అతడు మెస్సిని కలవడానికే వచ్చాడని ప్రచారం జరుగుతోంది. కానీ, విరాట్ డొమెస్టిక్ టోర్నీలో ఆడేందుకే ఇక్కడకు వచ్చాడని తెలుస్తోంది. భారత 50 ఓవర్ల దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ లో విరాట్ కోహ్లీ ఆడతాడని సమాచారం. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేసిన విరాట్ ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే జట్టులో కొనసాగాలంటే అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీలో ఆడాలని బీసీసీఐ నిబంధనలు పెట్టింది. దీంతో విరాట్ ఈ విజయ్ హజారే టోర్నమెంట్‌లో రీ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో కోహ్లీ తన అన్ని మ్యాచ్‌లను బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆడే అవకాశం ఉంది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కు ఇటీవల కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్, తన ఎన్నిక తర్వాత స్టేడియంలో మ్యాచ్‌లను తిరిగి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. దీంతో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించడానికి మార్గం సుగమం అయ్యింది. విరాట్ తోపాటు స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇద్దరూ టోర్నమెంట్ కోసం అందుబాటులో ఉంటున్నారని తెలిసింది. వీళ్లు మొదటి మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండవచ్చు. విరాట్ ఈ టోర్నీ ఆడనుండడంతో స్టేడియంలోకి అభిమానులను అనుమతించాలని కర్ణాటక బోర్డు ఆలోచనలో ఉంది. ఈ విషయంపై అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు సుజిత్ సోమసుందరం గతవారం బెళగావిలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశంలో చర్చించారు. విరాట్ ఆడనుండడం వల్ల అభిమానులకు కొన్ని స్టాండ్‌లను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. దాదాపు 2,000- 3,000 మంది వచ్చేందుకు వీలు కల్పించనున్నారు. దీంతో ఫ్యాన్స్‌లో కొత్త జోష్ వచ్చింది.

# మెస్సీకి 2011 వరల్డ్ కప్ జెర్సీ బహూకరించిన సచిన్

క్రీడా ప్రపంచంలో '10 నంబర్ జెర్సీ'కి గుర్తింపు తెచ్చిన ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు ఒకేచోట కనిపిస్తే ఎలా ఉంటుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారతరత్న సచిన్ టెండూల్కర్, ఫుట్‌బాల్ వరల్డ్ కప్ విజేత, అర్జెంటీనా ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఒకరినొకరు కలుసుకున్నారు. ఈ సునీల్ ఛెత్రీని కూడా కలిశారు. ఆ తర్వాత మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిశారు. ఆ తర్వాత 'మాస్టర్ బ్లాస్టర్' సచిన్ టెండూల్కర్‌ను మెస్సీ కలిశారు. ఇద్దరూ కొంత సమయం పాటు మాట్లాడుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ భారతదేశ ప్రజల తరఫున, మెస్సీ, అతని కుటుంబానికి సంతోషకరమైన జీవితం, మంచి ఆరోగ్యం ఉండాలని కోరుకుంటున్నాను" అని సచిన్ అన్నారు. లియోనెల్ మెస్సీ డిసెంబర్ 13న కోల్‌కతాకు చేరుకున్నారు. అక్కడ మెస్సీ తన భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్





సందర్భంగా సచిన్ తన 10వ నెంబర్ జెర్సీని మెస్సీకి బహుకరించారు. ఇది క్రికెట్, ఫుట్‌బాల్ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం. భారత పర్యటనలో ఉన్న మెస్సీ స్టార్లకు తన జెర్సీని గిఫ్ట్ ఇస్తుండగా.. భారత దిగ్గజం సచిన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌కు జెర్సీని ఇచ్చిన అపరూప ఘట్టం ముంబైలో చోటుచేసుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో లియోనెల్ మెస్సీ భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ మీడియాలో వైరల్ అవుతోంది. సచిన్ టెండూల్కర్ తన 2011 వన్డే ప్రపంచ కప్ జెర్సీని ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీకి బహుకరించారు. అదే సమయంలో అర్జెంటీనా దిగ్గజ ఫుట్‌బాలర్ 2022 ప్రపంచ కప్ ఫుట్‌బాల్‌ను సచిన్ టెండూల్కర్‌కు బహుకరించారు. సచిన్ టెండూల్కర్ ఏమంటున్నారో తెలుసుకోవడానికి మెస్సీతో పాటు అతని అనువాదకుడు కూడా ఉన్నారు. లియోనెల్ మెస్సీ భారతదేశంలో పర్యటనకు సంబంధించి మీ అభిప్రాయం ఏమిటని సచిన్ టెండూల్కర్‌ను ప్రశ్నించగా, "మేము లియోనెల్ మెస్సీ అంకితభావం, ఆటపట్ల పట్టుదల, నిబద్ధతను గౌరవిస్తాము. అతను వినయపూర్వకమైన స్వభావం కారణంగా, ఒక వ్యక్తిగా చాలా మంది మెస్సీని ఇష్టపడతారు. ముంబై, స్టేడియానికి వెళ్లారు. షారుఖ్ ఖాన్, గంగూలీ, మమతా బెనర్జీ, మరికొందరు ప్రముఖులు మెస్సీని కలిశారు. అయితే మెస్సీని చూడాలన్న తాపత్రయంతో అభిమానులు గోల చేశారు. స్టేడియంలోకి బాటిల్స్ విసిరేశారు. 22 నిమిషాల్లో మెస్సీ స్టేడియాన్ని వీడాడు. ఆ తర్వాత సాయంత్రానికి మెస్సీ హైదరాబాద్ చేరుకున్నారు. ఉప్పల్ స్టేడియంలో లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో కూడా పాల్గొన్నారు. ఓ టీంకు మెస్సీ, మరో జట్టుకు రేవంత్ కెప్టెన్‌గా వ్యవహరించగా తెలంగాణ సీఎం టీం గెలుపొందింది. నేడు మెస్సీ ముంబైకి చేరుకున్నాడు. తన పర్యటనలో భాగంగా మెస్సీ డిసెంబర్ 15న ఢిల్లీకి వెళ్లారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి పవన్ కళ్యాణ్ గారు ప్రాణం పెట్టి పనిచేశారు: దర్శకుడు హరీష్ శంకర్

'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి తొలి గీతంగా 'దేఖ్‌లేంగే సాలా' విడుదలైంది. ఈ గీతావిష్కరణ కార్యక్రమం శనివారం సాయంత్రం రాజమండ్రిలో జరిగింది. అభిమానుల కోలాహలం నడుమ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్, నిర్మాత నవీన్ యెర్నేని, గీత రచయిత భాస్కరభట్ల తదితరులు పాల్గొన్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి విడుదలైన తొలి గీతం 'దేఖ్‌లేంగే సాలా' అభిమానులు, సినీ ప్రేమికుల్లో ఒక్కసారిగా భారీ ఉత్సాహాన్ని రేపింది. ఉత్సాహభరితమైన సంగీతం, అద్భుతమైన నృత్య రీతులతో రూపొందిన ఈ పాటలో పవన్ కళ్యాణ్ తన అత్యంత ప్రజాదరణ పొందిన అవతారంలో కనిపిస్తున్నారు. వింటేజ్ స్టైల్, రా ఇంటెన్సిటీతో ఒకప్పుడు ప్రేక్షకులను ఉర్రూత లూగించిన ఆయన తన ఐకానిక్ బ్లాక్‌బస్టర్ పాటల జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేస్తున్నారు. ఈ పాటతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ అనే బ్లాక్‌బస్టర్ త్రయం ఘనంగా మళ్లీ కలిసింది. గతంలో చార్ట్‌బస్టర్ పాటలు, గుర్తుండిపోయే మాస్ ఎంటర్టైన ర్లను అందించిన ఈ త్రయం, 'దేఖ్‌లేంగే సాలా'తో తన విజయ పరంపరను కొనసాగి స్తోంది. పదునైన దృష్టి, విశిష్టమైన సంగీత అవగాహ నకు పేరుగాంచిన దర్శకుడు హరీష్ శంకర్.. మాస్, ఆధునిక అంశాలను మేళవిస్తూ రూపొందించిన ఈ పాటలో తన నైపుణ్యాన్ని మరోసారి నిరూపించారు. ప్రతి బీట్, ప్రతి స్టెప్, ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాటకు సమగ్ర ఆకర్షణను తీసుకొచ్చారు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ తన ఉత్సాహభరితమైన సంగీతంతో మరోసారి మాయ చేశారు. ప్రారంభం నుంచే శ్రోతలను ఆకట్టుకునేలా ఆయన ఈ పాటను స్వరపరిచిన తీరు కట్టిపడేసింది. భాస్కరభట్ల రాసిన సాహిత్యం అందరూ పాడుకునేలా ఉండటమే కాకుండా, ప్రేరణ కలిగించేలా ఉంది. అలాగే, సినిమా ఎలా ఉండబోతుందో తెలిపేలా సాహిత్యం అద్భుతంగా కుదిరింది. ఇక విశాల్ దద్లానీ గాత్రం పాటకు మరింత పవర్‌ను జోడించి, దీనిని ఖచ్చితంగా అందరూ ఇష్టపడే గీతంగా మార్చింది. 'దేఖ్‌లేంగే సాలా' గీతావిష్కరణ కార్యక్రమంలో దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ.. "దేవి శ్రీ ప్రసాద్ అంటే నాకు ఇష్టం. ఆనందం సినిమా చూసి.. ఈ సంగీత దర్శకుడితో జీవితంలో ఒక్కసారైనా పని చేయాలని కోరుకున్నాను. దేవుడు ఒక్కసారి కాదు.. మూడుసార్లు అవకాశం ఇచ్చాడు. భవిష్యత్తులో మరిన్ని సినిమాలకు కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను. దేవి శ్రీ ప్రసాద్ అంటే నాకు ఒక ఎమోషన్. దర్శకుడిని బట్టే సంగీతం వస్తుంది అంటూ.. తన కష్టాన్ని కూడా మా ఖాతాలో వేస్తుంటాడు. ఒక పాట యొక్క సంపూర్ణ తత్వాన్ని మీకు అందించడంలో అంకిత భావంతో పని చేసే సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్. పుష్ప తర్వాత దేశంలోనే అగ్ర సంగీత దర్శకుడిగా ఎదిగినా కూడా ఇప్పటికీ మొదటి సినిమాకి పని చేసినట్టుగా పని చేస్తున్నాడు. అడిగిన దానికంటే ఎక్కువ ఇచ్చే నిర్మాతలు నవీన్ గారు, రవిశంకర్ గారు. వారి వల్లే ఈ సినిమాకి ఇంత భారీతనం. విజయాలు వచ్చినా, పరాజయాలు ఎదురైనా ఎప్పుడూ ఒకేలా ఉంటారు. అందుకే మైత్రి సంస్థ దేశంలోనే అగ్ర నిర్మాణ సంస్థగా ఉంది. ఈ సినిమా పవన్ కళ్యాణ్ గారి వల్ల ఆలస్యమైందని కొందరు రాశారు. ఈ సినిమా పవన్ కళ్యాణ్ గారి వల్ల అసలు ఆలస్యం అవ్వలేదు. 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రయాణం గురించి వివరంగా చెబుతాను. మొదట ఒక ప్రేమ కథ చేయాల నుకున్నాం. కానీ, అభిమానులు గబ్బర్ సింగ్ లాంటి సినిమా కావాలని కోరుతుండటంతో సందిగ్ధంలో పడిపోయాం. అదే సమయంలో పాండమిక్ వచ్చింది. ఆ సమయంలో నేను కొంచెం డిప్రెషన్ లో ఉన్నాను. ఏ కథ చేయాలనే సందిగ్ధంలో నా వల్లే కొంచెం సమయం వృధా అయింది. ఒక రీమేక్ చేద్దామనుకొని అది కూడా పక్కన పెట్టాము. కొంచెం ఆలస్యమైనా పర్లేదు, అభిమాను లందరూ మళ్ళీ మళ్ళీ చూసే సినిమా చేయాలని మా టీం అంతా కలిసి పని చేశాము. నిజానికి పవన్ కళ్యాణ్ గారి వల్లే చిత్రీకరణ త్వరగా పూర్తయింది. ఆయన మమ్మల్ని ఊపిరి ఆడనివ్వకుండా షూటింగ్ చేశారు. ఉదయాన్నే కేబినెట్ మీటింగ్ కి విజయవాడ వెళ్ళిపోయేవారు. రెండు రోజులు షూటింగ్ ఉండదేమో అనుకునేవాళ్ళం. కానీ, ఆయన రాత్రి పూట షూటింగ్ కి సమయం కేటాయించేవారు. ఉదయమంతా ప్రజాసేవలో ఉండి, రాత్రి ఫ్లయిట్ లో హైదరాబాద్ వచ్చి తెల్లవారు జాము వరకు షూటింగ్ చేసి, మళ్ళీ మంగళగిరి వెళ్ళిన రోజులున్నాయి. 18 గంటలు, 20 గంటలు పని చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సినిమాకి పవన్ కళ్యాణ్ గారు ప్రాణం పెట్టి పనిచేశారు. మనస్ఫూర్తిగా కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నాను. కళ్యాణ్ గారు ఎప్పుడూ ఒక్కటే చెబుతుంటారు.. ప్రయత్నంలో లోపం ఉండకూడ దని. ప్రయత్నంలో లోపం లేదు కాబట్టే.. అపజయాన్ని చూసి కూడా ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నారు." అన్నారు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ.. "ఇంతటి ఉత్సాహభరితమైన వాతావర ణంలో ఈ పాట ఆవిష్కరణ వేడుక జరగడం చాలా చాలా సంతోషంగా ఉంది. మా నాన్న గారు దూరమై డిసెంబర్ 14కి పదేళ్ళు. ఆయన ఆశీస్సులతో ఒకరోజు ముందుగా ఈ పాటను విడుదల చేసుకోవడం ఆనందంగా ఉంది. హరీష్ శంకర్ గారు నాకు స్నేహితుడు, సోదరుడు లాంటి వారు. గబ్బర్ సింగ్, డీజే తరువాత మా కలయికలో వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ ఇది. సంగీతం, సాహిత్యం విషయంలో ఆయనకు గొప్ప అభిరుచి ఉంది. హరీష్ శంకర్ గారు సృష్టించిన సంచలనం గబ్బర్ సింగ్ ని అంత తేలికగా ఎవరూ మరిచిపోలేరు. జీవితంలో సమస్యలు రావడం సహజం. అప్పుడు మనం పాటించాల్సిన సూత్రం ఏంటో తెలుసా.. దేఖ్‌లేంగే సాలా. అదే ఈ పాట. ఒక కమర్షియల్ సినిమాలో, పవన్ కళ్యాణ్ గారి లాంటి అగ్ర కథానాయకుడుపై ఇలాంటి సందేశమిచ్చే పాటను రూపొందించే సందర్భాన్ని సృష్టించిన హరీష్ గారికి కృతజ్ఞతలు. సిచువేషన్ బాగుంటేనే పాట బాగా వస్తుంది. హరీష్ గారు ఇంత అద్భుతమైన సందర్భాన్ని ఇచ్చారు కాబట్టే.. పాట అద్భుతంగా వచ్చింది. భాస్కరభట్ల గారు అంతే అద్భుతంగా సాహిత్యం అందించారు. మైత్రి సంస్థ నాకు కుటుంబం లాంటిది. పవన్ కళ్యాణ్ గారిని ఎలా చూడాలని అభిమానులు చూడాలనుకుంటు న్నారో అంతకుమించేలా హరీష్ శంకర్ గారు 'ఉస్తాద్ భగత్ సింగ్'లో చూపించబోతున్నారు. ఈ సినిమా అభిమానులకు విందులా ఉంటుంది" అన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. "దేఖ్‌లేంగే సాలా పాట మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..





## 2026 జనవరి 1 న ప్రపంచ వ్యాప్తంగా "నువ్వు నాకు నచ్చావ్" 4K లో రీ-రిలీజ్

24 ఏళ్ళ క్రితం 2001 సెప్టెంబర్ 6 న తెలుగు తెర పై ఒక మ్యాజిక్ జరిగింది. అదే " నువ్వు నాకు నచ్చావ్ " సినిమా. ప్రేక్షకులకు విందు భోజనం తిన్నంత ఆత్మ సంతృప్తి. ఇప్పటికి చాలా సార్లు ఈ చిత్రాన్ని వీక్షించినా కూడా ఇంకా బోర్ కొట్టనంత రిపీట్ వేల్యూ ఉన్న కంటెంట్ ఇది. అందుకే 2026 కొత్త సంవత్సరాన్ని ఈ సినిమా తో చిల్ కావడానికి పూర్తి సాంకేతిక హంగులతో 4 కె లో రీ రిలీజ్ కి సిద్ధం అయ్యింది. ఈ సినిమా అప్పట్లో విదేశాల్లో పూర్తి స్థాయిలో రిలీజ్ కాలేదు. ఆ లోటు ని తీర్చడం కోసం కూడా ఈ సినిమా జనవరి 1 న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా తీస్తున్నప్పుడే నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ ఇది ఒక గొప్ప సినిమా అవుతుందనే నమ్మకంతోనే ఉన్నారు. విక్టరీ వెంకటేష్ ని సరికొత్త పంథా లో ఆవిష్కరించిన సినిమా ఇది. 'నువ్వే కావాలి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ భాస్కర్– త్రివిక్రమ్ ఫుల్ జోష్ తో చేసిన సినిమా ఇది. అప్పటికే త్రివిక్రమ్ కి 'మాటల మాంత్రికుడు' అనే ఇమేజ్ వచ్చేసింది. ఇప్పటికీ ఈ సినిమాలోని డైలాగ్స్ మార్మోగుతూనే ఉన్నాయి. ఇక కోటి సంగీతం, సిరివెన్నెల– భువన చంద్ర ల సాహిత్యం ఎవర్ గ్రీన్. ఆర్తి అగర్వాల్ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, ఎప్పటికీ గుర్తుండి పోతారు. ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, సునీల్, చంద్ర మోహన్, ఎంఎస్ నారాయణ.. ఇలా చెప్పుకుంటూ పోతే అందరివీ గుర్తుండిపోయే పాత్రలే. నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ– " తెలుగు సినిమా చరిత్రలో ఓ మైలురాయి అయిన "నువ్వు నాకు నచ్చావ్" ఇప్పుడు 4K లో తిరిగి థియేటర్లలోకి వస్తోంది. ఇది కేవలం రీ–రిలీజ్ కాదు. జనవరి 1, 2026 – కొత్త సంవత్సరాన్ని కుటుంబంతో కలిసి నవ్వులు పూయిస్తూ ప్రారంభించడానికి ఇదే సరైన సమయం. 25 ఏళ్లుగా రకరకాల మాధ్యమాల్లో ఆస్వాదిస్తున్న ఈ అనుభూతిని ఇప్పుడు థియేటర్ల లో సంపూర్ణంగా ఆస్వాదించండి. ఈ సినిమా షూటింగ్ 87 రోజులు జరిగింది. ప్రతి రోజూ నాకు గుర్తుంది. ఎక్కడ ఏమేం తీశామో, ఎలా తీశామో, ఒక టీమ్ వర్క్ లాగా ఎంత ఇష్టపడి పని చేశామో అన్నీ గుర్తున్నాయి " అని చెప్పారు.

# కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వృషభ' నుంచి తండ్రీ కొడుకు మధ్య అనుబంధాన్ని తెలియజేసే 'అప్పా..' సాంగ్ రిలీజ్

కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వృషభ'. తాజాగా ఈ చిత్రం నుంచి 'అప్పా..'అనే సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. తండ్రీ కొడుకుల మధ్య ఉండే పవిత్రమైన, గొప్ప అనుబంధా న్నితెలియజేసే ఈ పాట సినిమాకు ఆత్మ, వెన్నెముక లాంటిది. దీంతో సినిమా ప్రమోషన్స్‌కు ఎమోషనల్ స్టార్టింగ్ దొరికినట్టయ్యింది. సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను హిందీ, కన్నడ, తెలుగులో విజయ్ ప్రకాష్.. మలయాళంలో మధు బాలకృష్ణన్ పాడగా, సాహిత్యాన్ని మలయాళంలో వినాయక్ శశికుమార్, తెలుగులో కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని, హిందీలో కార్తీక్ ఖుష్, కన్నడలో నాగార్జున శర్మ అందించారు. ప్రతి రైటర్ తన పాటలో తమ సంస్కృతిని మిక్స్ చేసి ఎమోషనల్ టచ్ ఉండేలా చూసుకున్నారు. వృషభ మూవీలోని పాటలు టి సిరీస్ ద్వారా విడుదలవుతున్నాయి. ఈ సినిమా సంగీత ప్రయాణం ముందుగా అప్పా పాటతో మొదలైంది. డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోన్న ఈ మూవీని నంద కిషోర్ తెరకెక్కిస్తున్నాడు. ఈ ఏడాది ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా థియేటర్స్‌లో చూడాలనుకుం టున్న సినిమాటిక్ ఎక్స్‌పీర ియెన్స్ మూవీస్‌లో వృషభ ఒకటి. అన్నీ మాధ్యమాల్లో వృషభ ఫస్ట్ వీడియో సాంగ్ #అప్ప.. హృదయాన్ని హత్తుకునేలా తండ్రీ కొడుకుల బంధాన్ని తెలియజేసే పాట, సినిమాకు ఆత్మలాంటి పాట ఇది.. అని రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నంద కిషోర్ మాట్లాడుతూ '''వృషభ' మ్యూజికల్ జర్నీఅప్పా పాటను స్టార్ట్ చేశాం. ఈ సినిమా ద్వారా తండ్రీ కొడుకుల మధ్య ఉండే బలమైన, భావోద్వేగా బంధం గురించి మేం చెప్పాలని అనుకున్నాం. దాన్ని ఈ పాట ద్వారా చూపించాం. ఈ సినిమాకు ఈ పాట గుండెలాంటిది. అలాగే ప్రేక్షకులకు కథేంటో కూడా ఈ పాటతో చూపించే ప్రయత్నం చేశాం. సామ్ సి.ఎస్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇది ప్రారంభం మాత్రమే. సినిమా నుంచి మరిన్ని పాటలు విడుదలవుతాయి. సినిమా సోల్ ఏంటనేది రాబోయే పాటలతో ప్రేక్షకులకు మరింతగా అర్థమవుతుంది. సాధారణంగా కుటుంబం కోసం, పిల్లల కోసం తపన పడే తండ్రి గురించిన సినిమాలు చాలా తక్కువగానే వచ్చాయి. ఈ కథను మాత్రం తప్పకుండా చూడాల్సిందే'' అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సి.ఎస్ మాట్లాడుతూ ''డైరెక్టర్ నందగారు వృషభ స్టోరీ నాకు చెప్పగానే తండ్రీ కొడుకు మధ్య ఉండే ఎమోషన్ బాగా కనెక్ట్ అయ్యింది. అప్పా..సాంగ్ కంపోజ్ చేసేటప్పుడు పాటను కంపోజ్ చేయాలనే ఆలోచనతో కాకుండా నాకు వ్యక్తిగతంగా హత్తుకున్న ఎమోషన్‌కు పాట చేస్తున్నట్లు భావించాను. మోహన్‌లాల్‌గారి వంటి గొప్ప నటుడు ఉన్నప్పుడు ఈ ఎమోషన్ నెక్ట్స్ లెవల్‌లో ఎలివేట్ అవుతుంది. ఆయన ఈ ఎమోషన్‌కు గుండెలాంటి వారు. ఆయన నటన అందరికీ స్ఫూర్తినిచ్చింది. నందగారికి ఉన్న క్లారిటీతో ఆయనకు ఎలాంటి పాట కావాలనేది నాకు సులభంగా అర్థమైంది. ఈ అప్పా.. పాట విన్నప్పుడు ప్రేక్షకులకు కూడా తండ్రి అనే బంధంలోని ఎమోషన్‌కు కనెక్ట్ అవుతారు. ఇది మేం నిర్మిస్తోన్న ప్రపం చంలోని చిన్న భాగం మాత్రమే'' అన్నారు. మోహన్ లాల్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో సమర్జీత్ లంకేష్, రాగిణి ద్వివేది, నయన్ సారిక, అజయ్, నేహా సక్సేనా, గరుడ రామ్, వినయ్ వర్మ, అలీ, అయప్ప పి.శర్మ, కిషోర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ చేశారను. ఎస్ఆర్‌కె, జనార్ధన్ మహర్షి, కార్తీక్ డైలాగ్స్ రాశారు. పీటర్ హెయిన్స్, సంట్ సిల్వ, గణేష్, నిఖిల్ పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేశారు. కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై 'వృషభ' చిత్రాన్ని శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాత. మలయాళం, తెలుగులో సినిమాను రూపొందించారు. క్రిస్మస్ సందర్భంగా ఈ చిత్రం డిసెంబర్ 25 ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ అవుతోంది.



## రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనది. -దగ్గుబాటి పురందేశ్వరి

రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనది అని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎన్టీఆర్ రామారావు గారు పేరు ఎప్పటికీ నిలిచిపోతుందని, పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి పురందేశ్వరి పేర్కొన్నారు.

ఆడియో రూపంలో రూపొందించిన 1984 ఆగస్టు పరిరక్షణో ద్యమం సజీవ చరిత్ర పుస్తకాన్ని డిసెంబర్ 13 హైదరాబాద్ FNCC లో నిర్వహించిన కార్యక్రమంలో పేర్కొన్న శ్రీమతి పురందేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆడియో ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మా తెలుగు తల్లికి గీతాలాపన జరిగింది.

జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ టీడీ జనార్ధన్ చైర్మన్ గా ఉన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ రూపొందించిన సజీవ చరిత్ర పుస్తకం ఆడియో రూపం విడుదల కార్యక్రమం జరిగింది.

ముందుగా రచయిత విక్రమ్ పూల పుస్తక పరిచయం చేశారు.

# ప్రేక్షకాభిమానుల హృదయాలలో శోభన్ బాబుది శాశ్వత స్థానం

నటుడిగా, వ్యక్తిగా నటభూషణ శోభన్ బాబుకు ఓ ప్రత్యేకస్థానం ఉందని సీనియర్ నటుడు మురళీమోహన్ అన్నారు. శోభన్ బాబు కథానాయకు డిగా రూపొందిన 'సోగ్గాడు' చిత్రం 50 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19న హైదరాబాద్ లో స్వర్ణోత్సవ వేడుకను నిర్వహించబోతున్నారు. అలాగే సురేష్ ప్రొడక్షన్స్ అదే రోజున ఈ సినిమాను రీ రిలీజ్ చేయనుంది. ఈ క్రమంలో హైదరాబాద్ లోని రామానాయుడు స్టూడియోలో స్వర్ణోత్సవ కర్టెన్ రైజర్ (ముందస్తు) ఈవెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ, "నాకు తొలి అవకాశం ఇచ్చింది నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు అయితే నన్ను ప్రోత్సహించింది దాసరి నారాయణరావు, నన్ను సినిమా రంగంలోనికి రమ్మని ఆహ్వానించింది శోభన్ బాబు. నా జీవితంలో ఈ ముగ్గురినీ ఎన్నటికీ మరచిపోలేను. శోభన్ బాబుతో నేను 'ముగ్గురు మిత్రులు' అనే చిత్రం కూడా తీశాను. క్రమశిక్షణకు ఆయన మారుపేరు. ఆయన నుంచి నాలాంటి వారెందరో స్ఫూర్తి పొందారు. మా బ్యానర్ లో తీసిన "అతడు' సినిమాలో ఓ ముఖ్య పాత్ర కోసం ఆయనకు బ్లాంక్ చెక్కు ఇచ్చి నటించమని కోరాను. కానీ ఆయన అంగీకరించలేదు. అందాల నటుడిగా నాకున్న పేరును అలానే కొనసాగించాలంటే ఇతర పాత్రలు ఏవీ చేయకూడదని నిర్ణయించుకున్నట్టు అప్పట్లో నాకు చెప్పారు. అయన భౌతికంగా దూరమై 17 ఏళ్లు అయ్యింది. అంతకుముందు 13 సంవత్సరాలు పాటు ఆయన నటించలేదు. అంటే 30 ఏళ్లు గడిచినా శోభన్ బాబు ను గుర్తుపెట్టుకుని అభిమానులు మంచి మంచి కార్యక్రమములు నేటికీ చేస్తున్నారంటే...అది శోభన్ బాబు పట్ల వారికి ఉన్న ప్రేమ, గౌరవమే కారణం" అని అన్నారు. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత, నిర్మాత డి.సురేష్ బాబు మాట్లాడుతూ, "1975లో విడుదలైన 'సోగ్గాడు' చిత్రం తమ సంస్థకు మంచి పేరును, డబ్బును తెచ్చిపెట్టింది. సౌండ్ కు సంబంధించి నేటి టెక్నాలజీని ఉపయోగించి ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతున్నాం. మా సంస్థ చిత్రాలను ఏఐలోకి మార్చే ప్రక్రియను కూడా కొనసాగిస్తున్నాం" అని చెప్పారు. నిర్మాత కైకాల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అప్పట్లో శోభన్ బాబుతో 'అడవి రాజా', 'ఇద్దరు దొంగలు' చిత్రాలను తాను తీశానని, క్లాస్ హీరోగా పేరున్న ఆయనతో మాస్ చిత్రాలను తీసి..హిట్ కొట్టానని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో అట్లూరి పూర్ణ చంద్రరావు, కె.ఎస్.రామారావు, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, రేలంగి నరసింహారావు, రాశీ మూవీస్ నరసింహా రావు, కె.మురళీమోహనరావు, మాజీ ఎమ్మెల్యే జేష్ట రమేష్ బాబు, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ సుధాకర్ బాబు, కన్వీనర్ సాయి కామరాజు, పూడి శ్రీనివాస్, బి. బాలసుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాస్ రావు, వీరప్రసాద్, విజయ్ కుర్రా రాంబాబు, తెలంగాణ శోభన్ బాబు అభిమానులు తదితరులు పాల్గొని, స్వర్ణోత్సవానికి ప్రేక్షకాభిమానులందరూ హాజరై, విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756